STATE INFORMATION CENTER ANDHRA PRADESH HYDERABAD

ANDHRA JYOTI, VIJAYAWADA Regd; No. HYD 82

ఆంధ్రజ్యోతి

ఉదయం

★★★ Telephones- 74212, 74343

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

123064

సంపుటి 15
సంచిక 122

విజయవాడ, నవంబరు 3, 1974 ఆదివారం

6 పేజీలు
25 పైసలు

68 సం॥లుగా దేశ ప్రఖ్యాతి గాంచిన
నారసింహలేహ్యం (రిజిష్టర్డు బ్రేండుపేరు)
పాలామిశ్రీ, నవేదామిశ్రీ, రజితము, కుంకుమపువ్వు మొ॥ అనేక వస్తువులు దాయము. అన్నివిధములైన బలహీనతలను పోగొట్టి పుష్టి, పటుత్వము, మిక్కిలి బలము కలిగించుటలో అత్యుత్తమ మయినది.
220 గ్రా॥ డబ్బా రు. 6-75. పోస్టేజీ అదనము
పి.శి.ఏ.అండ్‌కో॥ పెరిదేసు, ప్రకాశం జిల్లా
పెద్ద క్యాట్లాగు, వైద్య సలహా ఉచితము. ఏజెన్సీలు ఇవ్వబడును

తాజావార్త!
టెక్స్‌టైల్ మిల్లుల చరిత్రాత్మక తీర్మానం !
శ్రీ కృష్ణా షా రూమ్‌వారి నిర్ణయం !!
కేంద్ర ప్రభుత్వ అభ్యర్థనపై ప్రముఖ టెక్స్‌టైల్ మిల్లుల యజమానులు సమావేశమై—అన్ని రకముల వస్త్రములపై 25% ధరలు తగ్గించడానికి తీర్మానించారు. ఈ తీర్మానానికి హర్షం వెలుబుచ్చుతూ—విజయవాడ శ్రీ కృష్ణా షో రూమ్‌వారు దీపావళి పండక్కి తెప్పించిన అన్ని వస్త్రాలపై 25% వరకు ధర తగ్గించడానికి నిర్ణయించారు! సాహసంతో కూడిన ఈ నిర్ణయాన్ని ప్రారంభంగా తీసుకున్న శ్రీ కృష్ణా షోరూమ్ యజమాని శ్రీ కూరపాటి రామ్మోహనరావును అందరూ అభినందించారు. (మా ప్రత్యేక విలేకరి).

పాలనా సౌలభ్యంకోసం పంచాయతీ సమితులు ప్రాతిపదికగా రెవిన్యూ తాలూకాల పునర్వ్యవస్థీకరణ

విజయవాడలో పంచాయతీరాజ్ ప్రథమ ప్రాంతీయ సమ్మేళనాన్ని ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, నవంబరు 2— పరిపాలనా సౌలభ్యం, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల సమన్వయం నిమిత్తం పంచాయతీ సమితుల ప్రాతిపదికపై రెవిన్యూ తాలూకాలను పునర్వ్యవస్థీకరించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు సూచించారు.

పంచాయతీ సంస్థలకు రాలేయే ఎన్నికలను దృష్టిలో పుంచుకుని, పంచాయతీల పట్టం వివరణ విధులను వచ్చే శాసనసభ సమావేశంలోనే రేపాలని ప్రభుత్వం యోచిస్తున్నదని ఆయన చెప్పారు.

శ్రీ వెంగళరావు నేటి ఉదయం ఇక్కడ కైవ మిల్లర్స్ హాలులో, ప్రాంతీయ పంచాయతీరాజ్ ప్రథమ సమ్మేళనాన్ని ప్రారంభించారు. పంచాయతీరాజ్ మంత్రి శ్రీ కొకిలాల లక్ష్మణదాసు అధ్యక్షత వహించారు.

తెలుగుగోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల నుంచి పోలైన దాదాపు 159 మంది ప్రతినిధులను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, గ్రామసీమల అభివృద్ధికి, గ్రామ స్వరాజ్య సాధనకు ఏకైక సాధనమైన పంచాయతీరాజ్‌ను పునరుజ్జీవింపజేసి, పటిష్టంచేసే కృషిలో ప్రభుత్వానికి సహకారం మీద్వారా ఏర్పడనందుగా సమ్మేళనంలో పాల్గొంటున్న ప్రతినిధులను కోరారు.

పంచాయతీరాజ్యా మండలి అధ్యక్షులుగా 1973లో పంచాయతీ వ్యవస్థల పనితీరుపై సమగ్ర సమీక్షను నిర్వహించిన శ్రీ వెంగళరావు పంచాయతీల యొక్క ఆర్థిక పరిస్థితి శీఘ్రగతిలో క్షీణిస్తున్న స్థితిపట్ల విచారం ప్రకటించారు. గ్రామ పంచాయతీలకు ఆదాయాన్ని అర్థించేట్లు పనులు కల్పించే విషయం సమ్మేళనం సూచించాలని అభివృద్ధి కార్యక్రమాలు, బాధ్యతలు ఏ విధంగా వుండాలో సూచించాలని విజ్ఞప్తి చేశారు.

పంచాయతీ వ్యవస్థ రద్దు జరగదు

పంచాయతీ వ్యవస్థలో లోపాలు కొందరి వల్ల జరుగుతున్నాయని ముఖ్యమంత్రి అంగీకరించారు. అయితే కొందరు కోరుతున్నట్లుగా ఈ వ్యవస్థను రద్దుచేయడం జరగబోదని స్పష్టం చేశారు.

అధికార, అనధికార వివాదం

జిల్లా స్థాయిలో కాని, సమితి స్థాయిలో కాని అధికారంగిరించి, బాధ్యతల గురించి అధికార అనధికారుల మధ్య వివాదం తగదని ఆయన విజ్ఞప్తి చేశారు.

మంచి పనులు ఎవరు చేసినా అడ్డు చెప్పేదెవరూ అని ప్రశ్నించారు. రాజకీయాలు అభివృద్ధి కార్యక్రమాలకు అవరోధం కారాదని ఆయన హితవు చెప్పారు.

నూతన గ్రామీణ వ్యవస్థ

ఆర్థిక, అభివృద్ధి కార్యక్రమాలు, ఎన్నికలు, ఎరువులు, నిత్యావసర వస్తువుల పంపిణీకి సంబంధించి పంచాయతీ సంస్థల బాధ్యత ఏవిధంగా వుండాలో సమ్మేళన్ వివరించి, నూతన గ్రామీణ వ్యవస్థ ఆవిర్భావానికి దోహదం చేయాలని ప్రభుత్వం నుంచి అవసరమైన ఉత్తేజం, సహకారం ఎల్లవేళలా వుంటుందని ఆయన హామీ యిచ్చారు.

శ్రీ లక్ష్మణదాసు ఉద్బోధ

సమ్మేళన్‌కు అధ్యక్షత వహించిన పంచాయతీరాజ్ మంత్రి శ్రీ కొకిలాల లక్ష్మణదాసు ప్రసంగిస్తూ, పంచాయతీ సంస్థల కార్యకర్తలలో ఈ నాడు వున్న నిరాశ నిస్పృహలకు కారణాలు వెదికే కంటే, ఈ సంస్థలకు తిరిగి జీవం పోసే కృషికి సమ్మేళన ప్రాధాన్య మివ్వాలని ప్రతినిధులకు ఉద్బోధించారు.

ఇవాళ జరుగుతున్న సమ్మేళన్ కాకత్వరలో విగ్రహపట్టుం, ఒరుపతి, వరంగల్, హైదరాబాద్‌లో జరిగే ప్రాంతీయ సమ్మేళనాల సూచనలు దృష్టిలోకి తీసుకుని పట్టణికి చేయవలసిన సవరణలను తుదిగా ఒక సంఘం రూపొందిస్తుందని శ్రీ లక్ష్మణదాసు వివరించారు.

ప్రజాస్వామ్యానికి మూలస్తంభమైన పంచాయతీ వ్యవస్థను పటిష్టం చేయడానికి ప్రభుత్వం, ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు కూడా పట్టుదలతో వున్నారని ఆయన తెలుపుతూ, మహారాష్ట్ర, కర్ణాటకలలో వలె గ్రామీణ ప్రజల పేరలో ఈ సంస్థలు నిర్వహించవలసిన గురుతర బాధ్యతను సమ్మేళన్ గుర్తించవలేయాలని సూచించారు.

ప్రస్తుత పంచాయతీరాజ్ వ్యవస్థలో లోపాలున్నాయని ఆయన అంగీకరించారు. పెద్దకు గ్రామాలలో సర్పంచులను సంప్రదించకుండానే అధికారులు పథకాలకు ఉపయోగపడే భూములకు కూడా పట్టాలు ఇచ్చివేస్తున్న ధోరణిని ఆయన విమర్శించారు

పంచాయతీరాజ్ మండలి అధ్యక్షులు శ్రీ ఎన్. యతిరాజారావు నివేదిక సమర్పించారు.

నాలుగు జిల్లాలనుంచి హాజరైన జిల్లా పరిషత్ అధ్యక్షులు, సభ్యులు, పంచాయతీ సమితుల అధ్యక్షులు, ఎన్నిక చేయబడిన రెండు గ్రామాల సర్పంచులు, అధికారులకు తొలుత కృష్ణా జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు స్వాగతం పలికారు.

పంచాయతీ సంస్థలు మంచుపడడానికి అందరూ బాధ్యులేనని ఆయన అంటూ, కార్యకర్తలకు బాధ్యత కల్పించవలసిన అవసరతను శ్రీ కోటేశ్వరరావు పేర్కొన్నారు. గ్రామ సీమలలో మారిపోవన్న అవసరాలకు అనుగుణంగా పంచాయతీ సంస్థలను మలచవలసిన అవసరం వున్నదని ఆయన చెప్పారు.

పంచాయతీరాజ్ సంస్థలను పటిష్టం చేయడంలో ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ మంత్రి చూపుతున్న శ్రద్ధపట్ల ఆయన హర్షం వ్యక్తంచేస్తూ, ప్రజాప్రభుత్వం ఇక్కడ జరుగుతున్న ఈ సమ్మేళన్ ఈ కృషికి అనువుగా సిఫారసులు చేయగలదన్న ఆశాభావం వెలిబుచ్చారు.

ఆరేళ్ళ అనంతరం తొలిసారిగా పి. సి. సి. సమావేశం ఇక్కడ నేడు జరుగుతున్నందున నాలుగు జిల్లాల నుంచే కాక, రాష్ట్ర మంత్రి నుంచి వచ్చిన కాంగ్రెసు నాయకులు పలువురు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

సమావేశానికి హాజరైన వారిలో పి. సి. సి. అధ్యక్షులు శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ, మంత్రులు శ్రీ తనమోలు వెంకట్రావు, శ్రీ పి. పుచ్చపోతులరెడ్డి, శ్రీ ఎన్. వెంకట్రామారెడ్డి, శ్రీ జె. చొక్కారావు, శ్రీ ఎం. వి. కృష్ణారావు, శ్రీ అనిమ్ పాషా, శ్రీ పల్లా సుబ్బారాయుడు, పార్లమెంటుసభ్యులు శ్రీ మాగంటి అంకినీడు, కొమ్మారెడ్డి సూర్యనారాయణ, మాజీ మంత్రి శ్రీ అక్కిరాజు బాసుదేవరావు, పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ ఎ. బాపినీడు, పలువురు శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులు నాలుగు జిల్లాల కలెక్టర్లు శ్రీ జి. కుమారస్వామిరెడ్డి, శ్రీ కె. ఆర్. వేణుగోపాల్, శ్రీ కె. ఉండ్రయ్య, శ్రీ నారాయణ్, పదిపర అధికార.అనధికార ప్రముఖులు వున్నారు.

పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి శ్రీ ఎం. వి. రాజగోపాల్ ముఖ్యమంత్రి, తదితర అహూతులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సమ్మేళన చర్చలు కొనసాగించింది.

విజయవాడలో పంచాయతీరాజ్ సదస్సులో ముఖ్యమంత్రి ప్రసంగిస్తున్న దృశ్యం

సినిమా పంపిణీ రంగం జాతీయం

కేంద్రం యోచన

న్యూఢిల్లీ, నవంబర్ 2—దేశంలో చలన చిత్ర పంపిణీ వ్యవస్థను జాతీయం చేయాలని కేంద్రం యోచిస్తున్నది. తర్వలో ఢిల్లీలో చలన చిత్రాల పంపిణీ సంస్థలను స్వాధీనం చేసుకొనడం ద్వారా ఈ కార్యక్రమం ప్రారంభం అవుతుంది.

అక్రమ ధనాన్ని అదుపుచేయడానికి ప్రభుత్వం ఈ రంగాన్ని స్వాధీనం చేసుకొనాలని భావిస్తున్నది పెద్ద మొత్తంలో పంపిణీదారులు అక్రమ ధనాన్ని, పన్నుమినహాయింపులను అందచేస్తున్నట్లు ప్రభుత్వం భావిస్తున్నది.

చలన చిత్రాల పంపిణీకై కేంద్ర సమాచార శాఖ వచ్చే ఏడు ఆరంభంలో "జాతీయ చలనచిత్ర అభివృద్ధి సంస్థ" అనే ఒక సంస్థను ప్రారంభించనున్నది.

విదేశాలనుంచి చలన చిత్రాల దిగుమతి, విదేశీ చిత్రాల పంపిణీ బాధ్యతలను ఈ సంస్థ నిర్వహిస్తుంది.

"జనతాబజార్"లో విద్యుచ్ఛక్తి అక్రమవాడకం

హైదరాబాద్, నవంబరు 2— రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు నిఘా విభాగం హైదరాబాద్ శాఖ ఇంజనీర్లు నాంపల్లిలోని 'జనతా బజార్'లో అక్రమంగా విద్యుచ్ఛక్తి వాడుతున్న రెండుకేసులను పట్టుకున్నారు.

ప్రాథమిక ఆదారాలపై జరిమానాగా 88.847 రూపాయలు విధించారు. సర్కీట్‌లను తీసివేసినట్లు నిన్న ఇక్కడ జేసిన పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

బీహార్‌లో జనతా అసెంబ్లీ ఎన్నికలకు ఏర్పాట్లు

పాట్నాలో శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ వెల్లడి

పాట్నా, నవంబర్ 2—బీహార్ అసెంబ్లీ రద్దుకోరైనను ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి తిరస్కరించినందున, "జనతా అసెంబ్లీ"కి ఎన్నికలు జరిపే నిమిత్తం త్వరలో ఏర్పాట్లు ప్రారంభించనున్నట్లు సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేడిక్కడ తెలిపారు.

న్యూఢిల్లీనుంచి ఇక్కడకు వచ్చిన అనంతరం విమానాశ్రయంలో పత్రికలవారితో ఆయన మాట్లాడుతూ, త్వరలో ఎలక్షన్ ఆఫీసరును నియమించనున్నట్లు చెప్పారు.

బీహార్ అసెంబ్లీ, మంత్రివర్గం రద్దును అంగీకరించనని శ్రీమతి గాంధి నిన్న ఢిల్లీలో చేసిన ఉపన్యాసాన్ని శ్రీ నారాయణ్ ప్రస్తావిస్తూ, ఈ విషయం ఆమె తనతో అనలేదన్నారు. అసెంబ్లీ రద్దు చేయడంలో తన ఇబ్బందులను ఆమె వివరించారన్నారు.

"నేనుగాని, నాకార్యకర్తలుగాని తొందర పడడంలేదు. ఈ ఉద్యమం దీర్ఘకాలం సాగుతుంది. త్వరలో జరుగనున్న అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికలలో ప్రజలే తీర్పుచెబుతారు. అయితే జనతా అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన పనులు ఇపుడే ప్రారంభిస్తా"మని ఆయన అన్నారు

శ్రీ బారువా ప్రకటన

బొంబాయి, నవంబర్ 2—బీహార్ ఉద్యమంలో షెడ్యూల్‌కులాలు, గిరిజనులు మైనారిటీవర్గాలు చేరలేదని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి కె బారువా అన్నారు ఎట్టిన ప్రాంతాలవారే ఈ ఉద్యమంలో అధికులని ఆయన చెప్పారు

శ్రీ బారువా మహారాష్ట్ర ఏ సి సి నాయకులతో చర్చలు జరిపారు.

శ్రీమతి గాంధి, శ్రీ నారాయణ్‌లు విభేదాలను అధిగమించి, బీహార్ సమస్యకు తగిన పరిష్కారం కోసం వాతావరణం సృష్టించగలరన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

అసెంబ్లీ రద్దు, బీహార్ సమస్యకు పరిష్కారం కాదని ఆయన ఉద్ఘాటించారు.

కట్టుదిట్టంగా భద్రతా చర్యలు

పాట్నా, నవంబరు 2— నగరంలో భద్రతా చర్యలు కట్టుదిట్టం చేశారు పోలీసులు, పాట్నా వచ్చే బస్సులు, రైళ్ళపై గట్టినిఘా పుంచుతున్నట్లు అధికార వర్గాలు గత రాత్రి తెలిపాయి

ముందు జాగ్రత్త చర్యలకోసం జరుగుతున్న అరెస్టులు ఇంకా కొనసాగుతున్నాయి

బీహార్ సివిల్ సర్వీస్ అసోసియేషన్‌కు ముఖ్యమంత్రి హామీ

బీహార్ సివిల్ సర్వీసెస్ అసోసియేషన్ నిన్న ప్రారంభించిన నిరాహారదీక్ష మేరకు తన ఉద్యమాన్ని నిలుపు చేయించే నిమిత్తం ముఖ్యమంత్రి అబ్దుల్ గఫూర్ వారికి కొన్ని హామీలు ఇచ్చారు

ముఖ్యమంత్రి వ్రాత పూర్వకంగా ఇచ్చిన ఈ హామీలను తమ కేంద్ర కార్యవర్గం మందుంచనగలమని అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ వై. పి. వర్మ చెప్పారు.

కాంగ్రెస్ లెజిస్లేటర్ల నిర్ణయం

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నిర్వహిస్తున్న ప్రజాస్వామ్య వ్యతిరేక ఉద్యమం గురించి ప్రజలకు వివరించే నిమిత్తం తమ తమ నియోజకవర్గాలలో పర్యటించే ప్రదర్శనలు, సభలు నిర్వహించాలని 150 మంది కాంగ్రెస్ లెజిస్లేటర్లు నిర్ణయించారు.

ఉద్యోగులకు ప్రభుత్వం హెచ్చరిక

ఈ నెల నాలుగు, ఐదు తేదీలలో అనధికారంగా పనులకు గైరుహాజరయ్యే ప్రభుత్వోద్యోగులపై క్రమశిక్షణా చర్యలు తీసుకోగలనని బీహార్ ప్రభుత్వం నిన్న రాత్రి హెచ్చరించింది.

సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ పిలుపు మేరకు గతనెల 3, 4, 5 తేదీలలో బీహార్ బంద్‌లో పలువురు ప్రభుత్వోద్యోగులు పాల్గొన్నారు.

కారుపైకి రైలు దూసుకు పోగా ఒకని మృతి

హైదరాబాద్, నవంబర్ 2—దక్షిణ మధ్య రైల్వేలో నిజామాబాద్—నరసాపేట రైల్వే స్టేషన్ల మధ్య కొనబడి షిర్పూటలేరు వద్ద లెవెల్ క్రాసింగ్ వద్ద నేటి తెల్లవారుజామున పూర్ణి—పైచ్‌నాథ్ పాసింజర్—ఒక ప్రైవేటు కారుపైన దూసుకొనిపోవడంతో ఒక వ్యక్తి మరణించాడు. ముగ్గురు గాయపడ్డారు.

ఇక్కడి రైల్వే ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారం ప్రకారం కారుతో రైలు ఈ ప్రమాదంలో మరణించారని తెలుస్తున్నది.

కారులో ప్రయాణం చేస్తున్న వారిలో ఒకనిని ఉస్మానియా ఆస్పత్రిలో చేర్చారు. అతని పరిస్థితి ప్రమాదకరంగా వున్నది.

మిగిలిన వారిని పికారాబాద్ సంత్ ఆస్పత్రిలో ఎత్తమ చికిత్స చేశారు.

ఉద్యోగాలు చేసుకునే స్త్రీలకు హాస్టళ్ళు

కర్నూలులో మంత్రి శ్రీమతి లక్ష్మీదేవి వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, నవంబరు 2— హైదరాబాద్, విశాఖపట్నంలలో త్వరలో ఉద్యోగాలు చేసుకొనే స్త్రీలకు రెండు హాస్టళ్ళను ప్రభుత్వం ప్రారంభించనున్నదని సమాచార సంక్షేమ శాఖ మంత్రి శ్రీ ఎం. లక్ష్మీదేవి నేడిక్కడ విలేకరులతో చెప్పారు

60 శాతం కేంద్రం పథకంలో రెండు లక్షల జనాభా కలిగిన పట్టణాలలో ఉద్యోగాలు చేసుకొనే స్త్రీలకు హాస్టల్ భవనాలను నిర్మించడానికి ప్రతిపాదించినట్లు కూడా ఆమె తెలియచేశారు.

కర్నూలు విజయవాడ, రాజమండ్రి, వరంగల్ పట్టణాలలో అటువంటి హాస్టళ్ళను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆమె చెప్పారు.

స్త్రీలకు తగినంతగా ఉపాధి కల్పించే పరిశ్రమలను స్థాపించడానికి వీలుగా పట్టణాభివృద్ధి పథకం కింద లభ్యమయ్యే నిధుల నుంచి పేర్కొనదగిన మొత్తంలో ధనం సంపాదించడానికి ప్రయత్నిస్తున్నట్టు శ్రీ లక్ష్మీదేవి తెలియచేశారు.

రూబుల్‌తో రూపాయి మారకంరేటు మరింత తగ్గుదల

మాస్కో, నవంబరు 2— రూబుల్‌తో రూపాయి మారకం రేటు నేటినుంచి మరింత తగ్గుతుంది. యు. ఎస్. ఎస్. ఆర్. సెంట్రల్ బ్యాంకు నవంబరు నెలకు ప్రకటించిన రేట్లనుబట్టి ఇది తెలుస్తున్నది

కొత్తరేట్ల ప్రకారం పంద రూపాయలకు 9.44 రూబుల్స్.

చైనా మాజీ అధ్యక్షుడు లీ షావ్ చీ మృతి

హాంగ్‌కాంగ్, నవంబరు 2— చైనా సాంస్కృతిక ఉద్యమం సందర్భంగా ఏరి వేతకు గురైన మాజీ అధ్యక్షుడు లీ షావ్‌చీ చనిపోయినట్టు ఇక్కడ ప్రచురితమయ్యే చైనా వార్తా పత్రిక ప్రకటించింది లీ షావ్‌చీ చనిపోయినట్టు బాధ్యత గల కమ్యూనిస్టు వర్గాలు ప్రకటించడం ఇదే మొదటి.

లీషావ్‌చీ చైనాలో ఎక్కడో గృహ నిర్బంధంలో వున్నట్టు అంతకుముందు ధృవపడని వార్తలు తెలిపాయి. ఈ వార్తలను హాంకాంగ్‌లోని పరిశీలకులు కూడా అంగీకరించారు.

కామంగ్‌పావ్ అనే ఇంగ్లీషు పత్రిక, "చైనా సాంస్కృతిక విప్లవం సాధించిన విజయాలు" అన్న శీర్షికతో లీ మృతి వార్తను ఉటంకించింది.

లోకంతీరు

"ఈ మధ్య మీ తోటికవి, మీరు ఎడమొహం పెడమొహంగా వుంటున్నారేమిటో?"

"సాయుధ విప్లవం వెంటనే రావాలంటాడు అతను. నేను రెండు నెలలు ఆగుదా మరుగున్నాను, దాంతో వెర్రెత్తి వచ్చిండి".

గ్రామాలలో 'కింగ్ మేకర్'

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, నవంబరు 2— తమ సొంత గ్రామం నుంచి మరొక గ్రామానికి బదిలీచేస్తే ఆ పంచాయతీ సంస్థ అధిపతినే దించివేయగల సామర్థ్యం కొందరు ఉపాధ్యాయులకు వున్నది.

పంచాయతీరాజ్ ప్రాంతీయ సమ్మేళన్‌లో ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు ఎమత్కారంగా ఈ విషయం చెబుతూ, పంచాయతీ సంస్థలలో ఉపాధ్యాయుల బదిలీల సమస్య ప్రధానమైపోయిందని పేర్కొన్నారు

ఉపాధ్యాయ బదిలీల సమస్యపై అసంఖ్యాకంగా పిర్యాదులు అందుతూవుంటాయి అయిన అన్నారు ఈ సమస్యను కూడా పరిష్కారం మాదింపజేయవలసిందిగా ప్రతినిధులను ఆయన కోరారు

THE COLLEGE OF BUSINESS MANAGEMENT
Recognised & Affiliated to
The Institute of Business Management (India)
CHIKKADPALLY HYDERABAD-500 020, INDIA.
BOYS & GIRLS ● BY POST & IN PERSON ● EMPLOYED & UNEMPLOYED
Admissions are going on for limited seats for the following courses :-
(a) GRADUATESHIP — A M I B M (India) Part A & B
(b) DIPLOMA — A I B M (India)
ADMISSION QUALIFICATIONS Any Graduate degree for course (a) and S S L C or its equivalent for course (b)
STUDENTS FROM ALL OVER INDIA AND ABROAD ARE ON ROLLS.
SPECIAL FEATURES :- Qualified/Experienced Staff. Up-to-date Library Modern methods of Teaching Hostel for outsiders.
DETAILED PROSPECTUS : RUPEES FOUR BY CASH & RUPEES FIVE BY MONEY ORDER.
PRINCIPAL.

ADMISSION - NOTICE - FOR
GOVT. OF INDIA & UNION STATES – RECOGNISED DIPLOMAS & DEGREES.
BOYS & GIRLS ● BY POST & IN-PERSON ● EMPLOYED & UNEMPLOYED.
Admissions are going on for limited seats for the following courses :-
1. GRADUATESHIP (B.E.) :- AMIE (I), Studentship, Section 'A' & 'B' in Civil, Mech., Electrical, Chemical, Metallurgical, Mining & Electronics & Communication Engineering.
2. GRADUATESHIP (B.E.) :- Electronics & Telecommunication (AMIETE - India), Section 'A' & 'B'. (The College is having its own up-to-date laboratory for practicals with all modern equipments).
3. GRADUATESHIP (B.E.) :- Aeronautical Engineering, Studentship, Section 'A' & 'B' (All branches).
4. GRADUATESHIP (B.E.) .- Electronics & Radio Engineering (I.E.R.E. - U.K.).
5. GRADUATESHIP (B.E.) :- Marine Engineering (U.K.).
6. GRADUATESHIP (B.E.) :- Production Engineering (U.K.).
7. GRADUATESHIP (B.E.) :- Naval Architect (U.K.).
8. GRADUATESHIP (B.E.) .- Chemical Engineering (AMII.CHEM.E.), Studentship. Section 'A' & 'B'
9. GRADUATESHIP (B.E.) :- Metal Engineering (I.I.M. India).
10. GRADUATESHIP (B.E.) :- Surveyor of The Institute of Surveyor (India).
(ALL THE ABOVE COURSES ARE RECOGNISED BY THE GOVT. OF INDIA AND ALL UNION STATES AS EQU. TO B.E. OR B. TECH. DEGREE).
11. GRADUATESHIP :- Automobile Engineering (AMIAE), Studentship, Section 'A' & 'B'.
12. A.M.I.M.I. (India) :- Diploma Standard in Automobile Engineering. (For courses 11 & 12 this College is having its own workshop for practicals and also approved examination centre).
13. STATE BOARD OF TECHNICAL EDUCATION - A. P. DIPLOMAS :- L.C.E., L.M.E., L.E.E. & L.C.R.E. (Entrance & Final Year).
14. GOVT. OF A. P. DIPLOMAS :- Civil, Mechanical & Electrical.
15. CITY & GUILDS (LONDON) :- Electrical Diploma (L.E.E.).
16. CITY & GUILDS (LONDON) :- Radio & T.V.
17. GOVT. OF INDIA :- Radio officer's Course. (COP).
18. DIPLOMA COURSES IN REFRIGERATION AND AIR-CONDITIONING.
19. GOVT. OF A. P. :- Agriculture Engineering
20. DRAUGHTSMANSHIP :- Civil & Mechanical Engineering.
ADMISSION QUALIFICATIONS :- S.S.C. or H.S.C. or P.U.C. or Inter or B Sc. or Diploma Holders with any subjects.
అందుబాటులో గల సౌకర్యాలు :—
ఉద్యోగులు, నిరుద్యోగులు, షిఫ్ట్ మీద పనిచేస్తున్నవారు అయిన విద్యార్థులకు, రెగ్యులర్ - ఉదయం - సాయంకాలం తరగతులు. వర్క్‌షాపు శిక్షణ, గ్రంథాలయము. క్రీడలు, హాస్టల్ సౌకర్యాలు కూడ ఉన్నాయి. పోస్టల్ విద్యార్థులు సెలవు కాలంలో వర్క్‌షాపు శిక్షణపొందే సౌకర్యాలు కూడ ఉన్నాయి,
OFFICE HOURS – 8 a.m. to 2 p.m & 4 p.m. to 8 p.m Sunday 9 a.m. to 1 p.m
STUDENTS FROM ALL OVER INDIA & ABROAD ARE ON ROLLS.
DETAILED PROSPECTUS : RUPEES FIVE BY CASH & RUPEES SIX BY MONEY ORDER.

THE COLLEGE OF ENGINEERS
CHIKKADPALLI, HYDERABAD 500 020. (INDIA)
ఆఫీసర్ ఇన్‌ఛార్జ్
వి సెన్ చందర్
ఐ.ఎమ్.ఎ.సి.ఇ (యు.ఎస్.ఎ.) ప్రిన్సిపాల్
ఎమ్ ఐ.ఎమ్ ఐ , ఎమ్.ఐ.బి.ఎమ్ ఎస్. ఎమ్. రావు
ఎమ్.ఐ.ఏ.ఇ. (ఐ), సి.జి.ఐ.ఎ. (యు కె.) బి.ఇ., ఎమ్.ఐ.ఇ (ఐ)
గమనిక :
విశాఖపట్నంలో అతిత్వరలోనే ఒక బ్రాంచ్ కార్యాలయం ప్రారంభించటానికి, కాలేజ్ ఆఫ్ ఇంజనీర్స్ మేనేజ్‌మెంటువారు నిశ్చయించారు. దీని విషయమై ముందు ప్రకటనలకు, ఎదురుచూడవలసిందని, విద్యార్థులకు సలహా ఇస్తున్నాము.

వచ్చే జనవరినుంచి భూ సంస్కరణలు

పి. సి. సి. సమావేశంలో ముఖ్యమంత్రి వెల్లడి

అధికారంలో వున్నవారు అనుసరిస్తున్న విధానాలపట్ల మాజీమంత్రి శ్రీ పజయభాస్కరరెడ్డి నిశిత విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, నవంబరు 2— 1975 జనవరి నాటికి భూ సంస్కరణలను అమలు జరపగలమని, ఇంకనుభూమి పంపకాన్ని కూడా పూర్తి చేయగలమని నేడు ఇక్కడ జరిగిన రాష్ట్ర కాంగ్రెస్ కార్యనిర్వాహక వర్గ సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు పిల్లడించారు.

హరిజనులపై జరిగే అత్యాచారాలను ప్రభుత్వం సహించదని, అట్టి అరాచకాలను అరికట్టుటకు ఒక ప్రత్యేక విభాగాన్ని నియమించడం జరిగిందని, అరాచకాలను జరిపిన వారిపై కఠినచర్యలు గైకొంటామని అట్టి దురంతాలను అణచివేయుటకు రాష్ట్ర ప్రభుత్వం వెనుకాడదని ఆయన గట్టిగా హెచ్చరించినట్టు తెలిసింది.

21జిల్లాలలోని వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి పరచుటకుగాను ప్రతి జిల్లాకు ఒక కోటి రూపాయలు చొప్పున మంజూరు చేయగలమని అన్నారు. మెట్టప్రాంతాలలో నీటి వనరులు కలుగచేయడానికి భూగర్భ జలాలను వెలికితీసి 'రబీ పుకాలు పండించాలి రాయంతా చూడగలమని ఆయన పి. సి. సి. కార్యవర్గ సభ్యులకు తెలియచేశారని తెలిసింది.

భూగర్భజలాలను వెలికితీసే అన్వేషణను ఇప్పటికి మూడు జిల్లాలలో సర్వేజరిగిందని, మున్ముందు 18 జిల్లాలలోను ఆ పనిని నిర్వహించేట్టు చూడగలమని ఆ న్నారు ఈ కార్యక్రమ నిర్వహణకు యునైటెడ్ స్టేట్స్ ఆర్థిక సహాయం వుండగలదని అన్నారు

కాలేజీల పరస్పు అభివృద్ధికి మాస్టర్ ప్లాను తయారు చేయగలమని అన్నారు

రాష్ట్ర ప్రభుత్వానికి ఇంతకుముందు 18 కోట్ల రూపాయలు ఓవర్ డ్రాఫ్టు వున్నదని, దానిని పూర్తిగా తీర్చివేశామని అన్నారు. ఇంతవరకు 64 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వానికి రావలసిన బకాయిలలో ఇప్పటికి 44 కోట్లు వసూలు చేశామని ఇక 20 కోట్లు మాత్రం రావలసివున్నదని ముఖ్యమంత్రి తెలియచేశారు.

రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి రాష్ట్రానికి చెందిన న్యాయమైన సత్యులు. కేంద్ర మంత్రులు సహాయాన్ని కోరగలమని వారి సలహా సంప్రతింపులతో రాష్ట్రాన్ని పారిశ్రామికంగా ముందుకు తీసుకువెళ్ళేందుకు కృషి చేయగలమని అన్నారు.

రాష్ట్రం అభివృద్ధి కార్యక్రమాలకు ఎవరు ఆటంకాలు కలిగించినా కాంగ్రెస్ కార్యకర్తలు ఎదుర్కొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర కార్యవర్గ సమావేశం నేటి ఉదయం 11 గంటలకు ఇక్కడ ఆంధ్ర రత్నభవనంలో అధ్యక్షులు శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ అధ్యక్షతన జరిగింది.

శ్రీ వెంకటనారాయణ అధ్యక్షోపన్యాసం పిమ్మట జిల్లాసంఘాలను ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా సంఘ అధ్యక్షులు కాలాలా, జిల్లాలు, పట్టణ సంఘాల ఏర్పాటు పూనుకొనాలని, జిల్లా సంఘ అధ్యక్షులు విజ్ఞప్తిచేశారు.

ప్రజలలో సోషలిస్టు విజ్ఞానాన్ని కాంగ్రెసుకార్యకర్తలు ప్రచారం చేయాలని ప్రతిపక్షాలు జరుపుతున్న ఆందోళనను, అరాచకాలను అరికట్టాలని ఆయన కోరారు.

ప్రస్తుతం దేశంలో వున్న ఆర్థిక క్లిష్ట పరిస్థితులను ప్రతి ఒక్కరూ దృష్టిలో

1974 నవంబర్ 3 ఆదివారం	1974 నవంబర్ 4 సోమవారం
శ్రీ ఆనంద నామ సంవత్సర ఆశ్వయుజ బహు తిథి: రా॥ 3-39 రోహిణి. ఉ॥ 6-55 వర్జ్యం: మ॥ 12-17 నుంచి 1-52 వరకు	శ్రీ ఆనంద నామ సంవత్సర ఆశ్వయుజ బహుళదశమి: రా॥ 1 47 మృగశిర. ఉ॥ 6-07 అర్ద్రా తె॥ 1-01 వర్జ్యం: మ॥ 2-07 నుంచి 3-37 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

విఫల సమావేశం

ప్రధాని శ్రీమతి గాంధి శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌ల సమావేశం ఆకస్మికంగా జరిగింది అర్ధ తరంగా జరిగింది, ప్రాతిపదిక సిద్ధం కాకుండా జరిగింది, అందువల్ల అది విఫలం కావడంలో ఆశ్చర్యంలేదు.

ప్రధానితోగాని, ప్రధాని ప్రతినిధితోగాని సమావేశానికి తాను సిద్ధమేనని శ్రీ జయప్రకాశ్ ఇటీవల అంటూవచ్చారు. కాని, పరిష్కారపరికాశంలేని చర్చలు నిష్ప్రయోజనమని ప్రధాని ఈ సూచనను త్రోసిపుచ్చారు. అయినా, ఇరువురి సమావేశం జరిగిందంటే బహుశా శ్రీ జయప్రకాశ్ కోర్కెపైనే జరిగి వుండాలి. ఆయనతో సమావేశం జరపరాదన్న పట్టుదల తనకు లేదని నిరూపించడానికే ప్రధాని కూడా ఇందుకు అంగీకరించి వుండాలి. సమావేశం విఫలం కాగలదని తెలిసి కూడా ఉభయులు చర్చలు జరిపారు. అవి సఫలం కాకపోయినా, కనీసం ఒకరి అభిప్రాయాలు ఒకరు అవగాహన చేసుకొనడానికైనా అవి తోడ్పడివుంటే, సంతోషించవలసిన విషయమే.

శ్రీ జయప్రకాశ్ నడుపుతున్న ఉద్యమానికి మౌలికాశయం అవినీతి. అసమర్థత మొదలై నవాటి తొలగింపే అయితే దానితో ఏకీభవించవలసిన పనిలేదు. ఆ విషయాన్ని ప్రధాని కూడా స్వయంగా అంగీకరించారు. కాని, బీహార్ మంత్రివర్గంపై అస్పష్టమైన అవినీతి ఆరోపణలు చేయరాదని, నిర్దిష్టమైన ప్రతిపాదనలను పేర్కొంటే చర్యలు గైకొనగలమని ప్రధాని, సమావేశంలో పాల్గొన్న శ్రీ జగ్జీవన్‌రాం కూడా చెప్పారు. ఇది సరైన వాదం కాదనిపిస్తుంది. నిర్దిష్టమైన ఆరోపణలు జరిగినప్పుడు కూడా ప్రభుత్వం ఉపేక్షభావం వహించిన సందర్భాలు దేశంలో ఎన్నో వున్నాయి. కాగా, ఇటీవల దొంగ రవాణా వ్యాపారస్థులపై ప్రత్యేకించి ఎవరూ పేర్కొనకుండానే తీవ్రచర్యలు గైకొన్న కేంద్ర ప్రభుత్వానికి బీహార్‌లో ఎవరు అవినీతిపరులో ఇతరులు తెలియజేయవలసిన అవసరం వున్నదా?

అసలు సమస్య బీహార్ అసెంబ్లీ రద్దుకు, మంత్రివర్గం బర్తరఫ్‌కు సంబంధించినటిది. దీనిపై ప్రధానిగాని, శ్రీ జయప్రకాశ్‌గాని పట్టుదలలను విడనాడడానికి సిద్ధంగాలేరు. గుజరాత్ అసెంబ్లీని రద్దుచేయడం పొరపాటైందని, ఇకపై అట్టి పొరపాటు చేయబోమని ప్రధాని ప్రకటించారు. నిజమే. గుజరాత్ అసెంబ్లీ రద్దు జరిగినవెంటనే బీహార్‌లో ఉద్యమం ప్రారంభమైంది బీహార్‌లో కూడా అసెంబ్లీని రద్దుచేస్తే అటి ఉద్యమాన్ని ఇతరరాష్ట్రాలలో ప్రారంభించడానికి ప్రతిపక్షాలు సిద్ధంగా వున్నాయి. పైగా, గుజరాత్‌లో సగమందికిపైగా శాసనసభ్యులు రాజీనామా చేయడంతో నామమాత్రావశిష్టమైన అసెంబ్లీ రద్దు అనివార్యమై వుండివచ్చు. కాని, బీహార్‌లో ఆ విధంగా జరగలేదుగనుక, అక్కడ అసెంబ్లీ రద్దుకు అవసరం లేదు.

అసెంబ్లీ రద్దుకే కాక, గఫూర్ మంత్రివర్గం బర్తరఫ్‌కు కూడా ప్రధాని విముఖంగా వున్నారు. ఆయన అసమర్థుడన్న విషయమై సందేహంలేదు. కాంగ్రెసు పార్టీలో అధిక సంఖ్యాకులు ఆయన తొలగింపును కోరుతున్నారన్నది కూడా స్పష్టమే. అయినా, ఇప్పుడు ఆయనను తొలగించడం తమ ప్రతిష్ఠకు భంగంగా ప్రధాని భావిస్తున్నారు. అందువల్ల ఉద్యమం కొనసాగినంతకాలం శ్రీ గఫూర్‌ను తొలగించరాదని కేంద్ర నాయకత్వం నిశ్చయించుకున్నట్టు కనిపిస్తున్నది. అదే విధంగా శ్రీ గఫూర్ ముఖ్యమంత్రిగా కొనసాగినంతకాలం ఉద్యమాన్ని సడలించరాదని శ్రీ జయప్రకాశ్ పట్టుదలగా వున్నారు. ఈ పట్టుదలల మధ్య నిజంగా నలిగిపోతున్నవారు బీహార్ ప్రజలు

శ్రీ జయప్రకాశ్ ఉద్యమానికి ప్రతిగా మరొక ఉద్యమాన్ని నడపడానికి కేంద్ర నాయకత్వం నిశ్చయించింది. ఇంతే కాక, మరి కొంతకాలానికి శ్రీ జయప్రకాశ్ ఉద్యమం దాదాపుతట అదే చల్లారిపోగలదని ఆశిస్తున్నట్టు కూడా తోస్తుంది. ఇది సరైన అంచనా అవునో కాదో వేచిచూడాలి.

పార్వతీపురం నక్సలైట్ కుట్రకేసు

నాల్గవ రోజునుంచి విచారణ ప్రారంభం

విశాఖపట్నం, నవంబరు 2— పార్వతీపురం నక్సలైట్ బంద్రకేసు సెషన్స్‌లో విచారణ సెకండ్ అడిషనల్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ ఎదుట ఎప్పటి సోమవారమునుంచి ఇక్కడ ప్రారంభమౌతుంది.

విచారణ షెడ్యూలు ప్రకారం సోమ, మంగళవారాలలో ఆరోపణలను బాలురు చేస్తారు.

ఈ కుట్ర కేసులో మొదటి ఇన్వెస్టిగేషన్ నివేదికలో శ్రీ కానూ సన్యాల్, శ్రీ నాగభూషణం పట్నాయక్‌లతో సహా 140 మంది నక్సలైట్లపై 1970 జనవరిలో దాఖలుచేశారు. ఈ కుట్ర కేసులో నిందితులుగా ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్, కర్నాటక, కేరళ, తమిళనాడులకు చెందినవారు ఉన్నారు.

పట్టు ఇన్‌వెస్టిగేషన్ నివేదిక దాఖలు చేసిన తరువాత నిందితులలో 20 మంది సంపర్కణలలో చనిపోయారు. కొంతమంది పరారీలో ఉన్నారు. ఇద్దరు పోలీసు కస్టడీ నుంచి తప్పించుకుపోయారు. వారింతవరకు దొరకలేదు.

సెషన్స్‌కు పంపించిన 67 మందిపై సెషన్సులో విచారణ జరుగుతుంది. ఇంతకు ముందే యావజ్జీవ శిక్షలు పడినవారు విరిలో 11 మంది ఉన్నారు.

ట్రక్కుతో కారు డీ: ముగ్గురి దుర్మరణం

బొంబాయి, నవంబర్ 2— మిథాపూర్ సమీపంలో ఒక ట్రక్కుతో కారు ఢీకొనగా టాటా కెమికల్స్‌కు చెందిన సీనియర్ ఉద్యోగులు శ్రీ హెచ్. పి. షాఫ్, శ్రీ డి. జి పూజారి, ఆ కారు డ్రైవర్ మరణించినట్టు ఆ కంపెనీ ప్రధాన కార్యాలయానికి వార్తలు అందాయి.

ఈ ప్రమాదం నిన్న సాయంత్రం జరిగింది. ఈ కారు జామ్‌నగర్‌నుంచి మిథాపూర్‌కు వెడుతుండగా ఈ ప్రమాదం జరిగింది.

పంచాయతీరాజ్ ఆర్థిక సహాయ సంస్థను ఏర్పాటు చేయాలి: శ్రీ యతిరాజారావు విజ్ఞప్తి

విజయవాడ, నవంబరు 2—పంచాయతీరాజ్ సంస్థల నిర్వహించవలసిన కార్యక్రమాలకు తగు పెట్టుబడి సమకూర్చడానికి నరసింహం కమిటీ సూచించినట్లు ఎంపిక రాజ్ ఆర్థిక సహాయ సంస్థ ఏర్పాటుకు ప్రభుత్వం తగు చర్యలు గైకొనాలని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఎన్. యతిరాజారావు నేడు కోరారు.

ప్రాంతీయ పంచాయతీరాజ్ ప్రతిపత్తి సమ్మేళనం సందర్భంలో శ్రీ యతిరాజారావు సమర్పించిన నివేదికలో ఆయన ఇంకా ఇలా పేర్కొన్నారు:

"మన రాష్ట్రంలో పంచాయతీరాజ్ వ్యవస్థ ఏర్పడి 15 సంవత్సరాలు అయింది. మొదటి అయిదేళ్ల కాలంలోను మన పంచాయతీరాజ్ సంస్థలు ప్రశంసార్హంగా పని చేశాయి. అయితే ఈ వ్యవస్థలో ఆ తర్వాత నష్టదశకు కారణమేమిటి? అన్న విషయాన్ని జిజ్ఞాసతో పరిశీలించడానికి 1968లో కాంగ్రెసు లెజిస్లేటర్ పార్టీ శ్రీ వెంగళరావు అధ్యక్షతన ఒక సంఘాన్ని, రాష్ట్ర ప్రభుత్వం శ్రీ పి. నరసింహం అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేశాయి.

"ఈ రెండు సంఘాలు పంచాయతీరాజ్ వ్యవస్థ ఎనిచేస్తున్నతీరును జిజ్ఞాసంగా పరిశీలించి. వ్యవస్థను పటిష్టం చేయడానికి విలువైన సూచనలు చేశాయి.

"ఈ రెండు కమిటీల నివేదికలను పరిశీలిస్తే పంచాయతీ రాజ్ ప్రస్తుత దుస్థితికి ప్రధానకారణం. ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టబడిన పంచాయతీ రాజ్ ప్రయోగస్థాయిలో వుండటమే పంచాయతీరాజ్ అధికారుల విషయంలోగాని, వనరుల విషయంలోగాని ఎట్టి అభివృద్ధి జరగలేదు.

"అందుకాకుండా పంచాయతీ రాజ్ కార్యకర్తలను నిరుత్సాహపరచే సంఘటనలు ఎన్నో జరిగాయి. ఇందులో ముందుగా పేర్కొనదగినది జిల్లా డెవలప్‌మెంట్ బోర్డుల ఏర్పాటు. దీనివల్ల అధికారవర్గాలకు లభించాయి. ఆ తర్వాత కూడా పంచాయతీ రాజ్ సంస్థల అధికారులను తగ్గించడానికి, వనరులను తీసివేయడానికి ప్రయత్నాలు జరిగాయి.

"పంచాయతీరాజ్ సంస్థల బాధ్యతలు పెరిగాయి కాని, ఆర్థిక వనరులు మాత్రం పెరగలేదు. ధరలపెంపు ఏమస్యగా పరిణమించింది. పంచాయతీరాజ్ సంస్థలకు సొంత ఆర్థిక వనరులు లేవు. నిధులకోసం ఈ సంస్థలు ప్రభుత్వంపైన ఆధారపడవలసి వస్తున్నది. పంచాయతీరాజ్ సంస్థలకు గ్రాంట్లు 15 ఏళ్ల క్రితం నిర్ణయించబడినవి. అయితే ఈ పర్య ధరలు పెరగడంతో వ్యయభారం ఎంత పెరిగినా, ఈ గ్రాంట్లలోమార్పులేదు.

"ఆర్థిక వనరుల విషయంలో గ్రామ పంచాయతీల పరిస్థితి మరీ అధ్వాన్నంగా వున్నాయి. పన్నులు పూర్తిగా వసూలు కాకపోవడం ఒక కారణం. పన్నులు వసూలు కాకపోవడానికి ప్రధాన కారణం పైన్ పంచాయతీలకు జీవంమిద ఏమిచేసే కార్యనిర్వహణాధికారి. తగినంత సిబ్బంది లేకపోవడమే. ఈ పంచాయతీలో పర్యంచిలే కార్యనిర్వహణాధికారులుగా కూడా పనిచేయవలసివస్తుంది. అయితే వీరు నిర్మాగమాటంగా వ్యవహరించలేక పోతున్నారు. అందువల్ల గ్రూప్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లను నియమిస్తే తప్ప పంచాయితీ పన్నులు సక్రమంగా వసూలుకావడానికి అవకాశం వుండదనే చెప్పవలసివస్తుంది.

పంచాయితీల ఆదాయాన్ని వృద్ధిచేసే కృషిలో స్థిరాదాయం తెచ్చిపెట్టేటట్టు వంటి వనరుల అధిక ప్రాధాన్యం వహించవలసి వుంటుంది తోటల పెంపకంమార్కెట్ నిర్మాణం, చేపల పెంపకం వంటి కార్యక్రమాలు విశేషంగా అదనపు సహాయాన్ని చేకూర్చగలవు.

పంచాయతీ ప్రాంతాలలో పోరంబోకులు ఇతర ఎత్తుల భూములను, చెరువులను, చెరువుగట్లను పంచాయితీల స్వాధీనం చేయడానికి సత్వరమైన చర్యలు గైకొనాలి. దీనితోపాటు, అటువంటి కార్యక్రమాలకు ధనసహాయం అందజేయాలి. తమిళనాడులోవలె పంచాయతీలకు మ్యాచింగ్ గ్రాంట్లు ఇచ్చే పద్ధతిని ప్రవేశపెట్టాలి.

"పాఠశాల నిర్వహణ విషయంలోను, సాంఘిక సంక్షేమ కార్యక్రమాల విషయంలో పంచాయతీరాజ్ సంస్థల అధ్యక్షులు అన్యాయాలు చేస్తున్నట్టు ఒక అభిప్రాయం ప్రబలింది. ఇది అసలు విషయాలను పూర్తిగా అవగాహన చేసుకొనకుండా చేసే విమర్శ.

"పంచాయతీరాజ్ సంస్థలు విద్యాభివృద్ధికి ఎంతగా కృషి చేసింది ప్రొఫెసర్ ఎం. ముకాలిఫ్, డాక్టర్ ఎస్ వి రంగారావుగార్ల సర్వేలో స్పష్టం కాగలదు. ఒక్క కృష్ణా జిల్లాలోనే గత ఎడేళ్ళకాలంలో విద్యా కార్యక్రమాలకు దన, వస్తు, శ్రమదాన రూపాలలో 60 లక్షల రూపాయల మేరకు ప్రజల మంచి విరాళాలు లభించినట్టు వెల్లడైనది.

"బలహీనవర్గాల సంక్షేమానికి కేటాయించిన మొత్తాలను పూర్తిగా ఖర్చు చేయడం లేదన్నది మరొక విమర్శ. స్థలాల సేకరణ విషయంలో కూడా కొన్ని అపోహలు బయల్దేరినవి. ఇది వాస్తవం కాదు పెక్కు సందర్భాలలో సాధారణ విధులనుంచి అవసరమైన ఖర్చులు చేయగా బలహీనవర్గాల సంక్షేమానికి ఏమీ డబ్బు మిగలడంలేదు.

"1963 లో ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ పరిషత్తు స్థాపించారు. అప్పుడు దాని తొలి అధ్యక్షులు ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుగారన్న విషయం మీ అందరికీ తెలుసు. ఆయన అధ్యక్షత క్రింద అరు సంవత్సరాలపాటు పంచాయతీరాజ్ పరిషత్తు బాగా ఎనిచేసింది."

"పంచాయతీరాజ్ సంస్థలకు రాష్ట్ర పరిషత్తువంటి సంస్థ ఎంత అవసరమో ఇటీవల ఎరిగామాలు స్పష్టంగా విరుపించాయి. పంచాయతీరాజ్ సంస్థలకు ఎదురైన ఎన్నో చిక్కులు పరిషత్తు లోక్యం వల్ల పరిష్కారమైనాయి.

"ఢిల్లీలో, భువనేశ్వర్‌లలో లోగడ జరిగిన పంచాయతీ రాజ్ సమ్మేళనాలలో మహారాష్ట్ర, గుజరాత్‌ల గురించి ప్రశంసలేతప్ప ఆంధ్రప్రదేశ్ ప్రస్తావ కిరాలేదు. ఆ రెండు రాష్ట్రాల స్థాయికి మన రాష్ట్రం రావాలంటే మన రాష్ట్రంలో పంచాయతీ రాజ్ వ్యవస్థను మెరుగుపరచవలసిన ఆవశ్యకత ఎంతైనా వుంది.

"ఆ వ్యవస్థలో ఎట్టిమార్పులు చేసినా, పంచాయతీ రాజ్ సంస్థలు బాగా పనిచేయడం, చేయకపోవడమన్నది ముఖ్యమంత్రి మద్దతుపై ఆధారపడివుంటుంది. మహారాష్ట్రంలో పంచాయతీ రాజ్ వ్యవస్థ శాసనీయంగా పనిచేయడానికి ముఖ్యమంత్రి శ్రీనాయక్ అండదండలే ప్రధాన కారణం. మన రాష్ట్రంలో కూడా పంచాయతీరాజ్ వ్యవస్థకు ముఖ్యమంత్రి సంపూర్ణ మద్దతు లభించగలదని, పంచాయతీరాజ్ వ్యవస్థలో అచంచల విశ్వాసంగల శ్రీ వెంగళరావు దీని విజయానికి గట్టి కృషి చేయగలరని విశ్వసిస్తున్నాను. ఈ ప్రాంతీయ సమావేశాలు విజయవంతమై, శక్తిమంతమైన నూతన వ్యవస్థ నిర్మాణానికి దోహదం చేయగలవని ఆశిస్తున్నాను."

చంద్రుని కక్ష్యలో సోవియెట్ అంతరిక్ష ప్రయోగశాలలు

మాస్కో, నవంబర్ 2— టోటలు లేదుండా ప్రయోగించిన రెండు సోవియెట్ అంతరిక్ష ప్రయోగశాలలు లూనా—22, లూనా—23 ప్రస్తుతం చంద్రునిచుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నవని సోవియెట్ వార్తా సంస్థ టాస్ నేడు ప్రకటించింది.

తరువాత సోమవారంనాడు ప్రయోగించిన అలోమేటిక్ అంతరిక్ష ప్రయోగశాల నేడు కక్ష్యలోకి ప్రవేశించింది.

మరొక కేంద్రం లూనా—22ను జూన్ 3వ తేదీన ప్రయోగించారు. అది అయిదు రోజుల తరువాత 25 కిలో మీటర్ల ఎత్తునుంచి చంద్రుని ఉపరితలం పొటో తీసింది.

జిల్లా స్థాయిలో రాజకీయ మహాసభలు

(1 వ పేజీ తరువాయి)

వుంచుకొని, అధికోత్పత్తికి దోహదంచేసేందుకు కృషిచేయాలని అన్నారు.

నేడు జరిగిన రాష్ట్ర కార్యనిర్వాహక వర్గ సమావేశానికి 45 మంది సభ్యులు హాజరుకావలసి వుంది. కాని 33 మంది మాత్రమే సమావేశానికి హాజరయ్యారు.

కేంద్ర మంత్రులు శ్రీ కొత్తరఘురామయ్య, శ్రీ జి. వెంకటస్వామి నేటి సమావేశానికి హాజరై చర్చలలో పాల్గొన్నారు

సమావేశానికి ముఖ్యమంత్రితో 15 మంది మంత్రులు కూడా హాజరయ్యారు. హాజరయినవారిలో శ్రీయుతులు జె. చొక్కారావు, పాగి సూర్యనారాయణరాజు, పీనర్సారెడ్డి, డి. మునిస్వామి, తనమోలు వెంకట్రావు, మందలి వెంకటకృష్ణారావు, కొట్టం శ్రీరామమూర్తి, ఆనిపర్ పాషా, వుదుషోత్తమరెడ్డి, మహేంద్రనాథ్, కె. వి. కేశవులు, ఎస్. వెంకట్రామరెడ్డి ప్రభృతులు వున్నారు.

23 జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులలోనూ పది మంది అధ్యక్షులకు సమావేశానికి ప్రత్యేక కార్యాలయాలు అందజేశారు. వచ్చిన వారిలో పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు శ్రీ విడదవోలు మృత్యుంజయరావు తదితరులు కూడా వున్నారు

వార్డ్ మెంబరు సభ్యులు శ్రీ యస్ బి.సి.కె. పట్టాభి రామారావు, శ్రీ బి యస్. మూర్తి, కూడా హాజరయ్యారు. మహిళా సంస్థ తరపున శ్రీమతి కొండా పార్వతీదేవి, యూత్ కాంగ్రెస్ తరపున శ్రీ వసంత వాగేశ్వరరావు కూడా వున్నారు.

సమావేశానికి మొత్తం 63 మంది హాజరయ్యారు.

నేడు జరిగిన సమావేశంలో మొత్తం 15 మంది సభ్యులు చర్చలలో పాల్గొన్నారు. అందులో ముఖ్యంగా శ్రీ విజయభాస్కర రెడ్డి గట్టిగా మాటాడినట్టు. 1952 సంవత్సరంలో శ్రీ సంజీవరెడ్డికి, శ్రీ రంగాకు అభిప్రాయభేదాలువచ్చి కాంగ్రెస్ చీలిపోవడం జరిగిందని, అనంతరం పాత కాంగ్రెస్‌కు శ్రీమతి ఇందిరా గాంధికి విభేదాలు రావడం వల్ల మరికొందరు చీలిపోవడం జరిగిందని అన్నారట.

ఇక్కడ ప్రభుత్వవర్గం వ్యవహరిస్తున్న తీరుతెన్నులనుబట్టి ఏ పని చేపట్టినా ఒక వర్గానికే అనుకూలంగా వుండడాన్నిబట్టి, రెండవ వర్గాన్ని కూడా చేర్చుకుని కలిసికట్టుగా పనిచేయడానికి సముచితమైనప్రయత్నాలుజరగకపోవడంబట్టి రాష్ట్రంలో మరల కాంగ్రెసు చీలిపోవడం అనివార్య మేమోయని శ్రీ విజయభాస్కర రెడ్డి అన్నట్టు తెలుస్తున్నది.

ఇటీవల రాష్ట్ర స్థాయిలో కేంద్ర సహకార సంస్థల అధినేతల నియామకాన్ని కూడా ఆయన విశేషంగా విమర్శిస్తూ సహకార రంగానికి ఎట్టి ప్రమేయంలేని వ్యక్తులను, ఒకప్పుడు కాంగ్రెస్‌పై ద్వేషమే తిన వ్యక్తిని నియమించినట్టు ఆయన అరోపించారట.

హైదరాబాద్, పికింద్రాబాద్ పురపాలక సంఘాలకు చెందిన ఓటర్ల లిస్టులో 85 శాతం మందిదాకా ఓటర్లు చేరినట్టు విద్యార్థులు రావడంతో, ఆ రెండు నెలలవరకు కాంగ్రెసు అభ్యర్థులను ఎన్నికలలో నిలిపే కార్యక్రమాన్ని నిలుపుచేయాలని పలువురు సభ్యులు వాదించినట్టు తెలిసింది.

దానిపై తర్జన భర్జనలు జరిగాయి. ఆ ఎన్నికలు ప్రస్తుతానికి వాయిదావేయవలసిన అవకాశంవుంది. దీనితో రాష్ట్రంలోని మునిసిపల్ ఎన్నికల కార్యక్రమం మరి అరు నెలలు పొడిగించే అవకాశం వున్నట్టు నేటి సమావేశంలో జరిగిన చర్చలనుబట్టి వ్యక్తమౌతున్నది.

తీర్మానాలు

త్వరలో తాలూకా, జిల్లా పట్టణ కాంగ్రెసు సంఘాలను ఏర్పాటుచేయాలని నిర్ణయిస్తూ తీర్మానించారు. ఆ విషయాన్ని చూడడంతో కాంగ్రెస్ అధ్యక్షులకు అధికారమిచ్చారు.

రాష్ట్ర ప్రభుత్వం హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతుల లభివృద్ధికి కార్పొరేషన్ ఏర్పరచి, వ్యవసాయం, పశుపోషణ పరిశ్రమలను ప్రత్యేకంగా అభివృద్ధి చేస్తున్నందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తూ తీర్మానించారు.

నవంబరు 14వ తేదీన నెహ్రూ జయంతి, 19 వ తేదీన ఇందిరా గాంధి జయంతి వారోత్సవాలు రాష్ట్ర వ్యాప్తంగా జరపాలని, ఆ వారం రోజులు కాంగ్రెస్ జయాలను కార్యకర్తలు ప్రబోధం చేయాలని కోరుతూతీర్మానించారు.

రాష్ట్ర వ్యాప్తినా డిసెంబరు 31 నాటికి 20 లక్షల కాంగ్రెసు సభ్యులను చేర్చాలని తీర్మానించారు.

నవంబర్, డిసెంబర్ నెలలో జిల్లా స్థాయి రాజకీయ మహాసభలను నిర్వహించడానికి నిర్ణయించారు. ప్రతి జిల్లాలోను ఆ జిల్లాకు సంబంధించిన మంత్రులు పాల్గొనాలని ఆదేశించారు. రాజకీయ మహాసభలతోపాటు, శిక్షణ శిబిరాలను కూడా నిర్వహించాలని తీర్మానంలో పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రజల చిరకాల వాంఛితమైన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వం వెంటనే తగు చర్యలను గైకొంటున్నట్లు ప్రకటన చేయాలని వారు కోరారు.

భూ సంస్కరణలు

రాష్ట్ర ప్రభుత్వం భూ కమతాల పరిమితి చట్టాన్ని జనవరి 1వ తారీఖుకి అమలు జరప నిశ్చయించినందుకు ఈ సంఘంవారు వారిని అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మొదట్లో ఉద్దేశించినట్టు ఈ చట్టం అమలులోనికి ఎందుకు భూములను పేదలకు పంచే కార్యక్రమాన్ని ప్రభుత్వం పూర్తిచేయాలని ఈ సంఘం కోరుతున్నది.

విజయవాడను తరలివచ్చిన రాజధాని

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, నవంబరు 2— ఆంధ్రప్రదేశ్‌కు నడిబొడ్డునవుండి, అనధికార రాజధానిగా పేరువడిన విజయవాడ పట్టణం నేడు నిజంగానే రాజధాని అంతటి శోభను సంతరించుకున్నది. రాజధాని విజయవాడకు తరలి వచ్చినదా అనిపిస్తున్నది.

ఆరేళ్ళ అనంతరం తొలిసారిగా ఇక్కడ ప్రదేశ్ కాంగ్రెసు సంఘం సమావేశం జరగడం, ప్రథమప్రాంతీయ పంచాయతీ రాజ్ సమ్మేళన నిర్వహించడంతో త్రివర్ణ పతాకాలతో, అనేకాభ్యాకమైన కాన్లు, స్వాగత తోరణాలతో ఉత్సవ వాతావరణం గోచరించాయి.

గ్రామ స్థాయి నాయకుని నుంచి రాష్ట్ర అధినేతవరకు ఇవాళ విజయవాడలో వుండడం విశేషం. రాష్ట్ర మంత్రివర్గంలో మొత్తం మంత్రుల సంఖ్య 28 కాగా, ముఖ్యమంత్రితో సహా 15 మంది మంత్రులు నేడు ఇక్కడకు వచ్చారు. వీరిలో అంతకుపూర్వం విజయవాడ పౌరులు చూడని తెలంగాణా మంత్రులు వుండడం మరొక విశేషం.

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుతోపాటు ఈ క్రింది మంత్రులు నేడిక్కడ వున్నారు.

శ్రీయుతులు విడతల రంగారెడ్డి, పి. నరహరిరెడ్డి, జె. చొక్కారావు, తనమోలు వెంకటరావు, మందలి కృష్ణారావు, ఆనిపాషా, కె. వి. కేశవులు, డి. మునిస్వామి, పి. మహేంద్రనాథ్, పాగి సూర్యనారాయణరాజు, వి. వుదుషోత్తమరెడ్డి, ఎస్. వెంకట్రామరెడ్డి, సి. సుబ్బారాయుడు, కొట్టం శ్రీరామమూర్తి.

వీరుకాక, పి. సి. సి అధ్యక్షులు శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ, పి. సి. సి. ప్రధాన కార్యదర్శులు, విశేష సంఖ్యలో కాసనసభ్యులు, శాసన మండలి సభ్యులు, పంచాయతీ సమితుల అధ్యక్షులు, కాంగ్రెసు నాయకులు రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చారు.

కేంద్ర ప్రభుత్వ స్థాయిలో చూస్తే గృహనిర్మాణ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కొత్త రమూరామయ్య, పౌర సరఫరాల శాఖ ఉపమంత్రి శ్రీ జి. వెంకటస్వామి ఇక్కడే వున్నారు.

ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం జరిగిన మరు రోజు ఇలాంటి అపూర్వ సమావేశం హర్షణీయమైన సంఘటన అనే చెప్పాలి

న్యూఢిల్లీ, నవంబరు 2— దేశద్రోహ కార్యకలాపాలు కొనసాగిస్తున్న నాగ విద్రోహులవల్ల ప్రభుత్వం తన విధానాన్ని సడలించబోదని అధికారవర్గాలవారు చెప్పారు.

పుస్తకాలు

పిల్లల కథల పుస్తకాలు

బాల సాహిత్యానికి భాషల ఎల్లలు, అంతర్జాతీయ సరిహద్దులు లేవు ఏ దేశపు జానపదగాథలైనా పిల్లలను సులభంగా ఆకట్టుకుంటాయి.

కాని, తెలుగు బాలల దురదృష్టం ఏమిటోగాని బాల సాహిత్యాన్ని సృష్టించేవారు కాని, వాటిని ప్రచురించే వారుకాని చాలాతక్కువ. కాగితం కొరత లేనిరోజులలో కూడా బాలబాలికల మనోవికాసానికి తోడ్పడే పుస్తకాలు తెలుగులో చాలా తక్కువగా వచ్చాయి.

తెలుగులో బాలసాహిత్యం ప్రచురణలో వున్న లోటుపాట్లను ఎక్కడో మాస్కోలోవున్న ప్రగతి ప్రచురణాలయం తీర్చడానికి పూనుకోవడం విశేషమే. తక్కువ పేజీలు, రంగురంగుల చిత్రాలతో పసిహృదయాలను ఆకర్షించే రీతిలో "పిల్ల చేపలు, కాకి—తెల్లరెక్కల కాకి, మెర్రేనూ, అతని మిత్రులూ" అన్న పుస్తకాలలోని కథానాలు ప్రాచీన రష్యన్ బాలసాహిత్యానికి సంబంధించినవే అయినప్పటికీ, వాటిని సులభ శైలిలో తెలుగులోకి అనువదించిన తీరు మెచ్చదగినది.

ఏదైనా ఒక్క విషయం మాత్రం ఒప్పుకుని తీరాలి. కేవలం రూపాయికన్నా తక్కువ ఖరీదులో అంత అందమైన పుస్తకాలను ప్రచురించడం అన్నది రష్యా వారికే చెల్లింది.

(మెర్రేనూ, అతని మిత్రులు. వెల 90 పైసలు. కాకి—తెల్ల రెక్కలకాకి వెల 70 పైసలు. పిల్ల చేపలు వెల 80 పైసలు. ప్రచురణ: ప్రగతి ప్రచురణాలయం, మాస్కో. ప్రతులకు: విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ—2.)

బాల గీతావళి

"పెద్దల వలె పేరుపొంది
గ్రద్దల వలె తిరుగుచేల
పిన్నల వలె వున్నవేమి
పన్నీటిని చిలుకుదకై"

అని అంటారు తాడి వెంకటకృష్ణారావు తమ బాల గేయావళిలో. ఈ యువ కవులో పిల్లలకు ఎలా చెబితే అర్థం అవుతుందో తెలిసిన ప్రత్యేక శైలివుంది. సైన్సుసు, సామ్యవాదాన్ని, జాగ్రఫీని బాలలకు గేయాల రూపంలో బోధించడానికి ఈ కవి చేసిన కృషి ప్రశంసింపతగినది.

"ఎండలోన వానలోన
బండలవలె బ్రతుకనేల
పేద తాతలందర్ని
పిలుచుక వస్తాను

వద్దంటావా నాన్నా" అని అడుగుతాడు.

పిల్లలకు బహుమతిగా ఇవ్వదగిన మంచి పుస్తకం ఇది.

'నీరిచుక్క మొగ్గ' అనే అర్థవంతమైన పేరుతో ప్రచురించిన ఈ పుస్తకంలో మాత్రాబద్ధమైన చందస్సులో పాడుకొనడానికి వీలుగా ఏర్పరిచిన 60 గేయాలున్నాయి

మందు పేజీలలో డాక్టర్ పి. నారాయణరెడ్డి పేర్కొన్నట్టు 'మామూలుగా పిల్లల పాటల్లో కనిపించని ప్రగతి దృక్పథాన్ని ఈ రచయిత ప్రవేశపెట్టారు'

(నీరి చుక్క మొగ్గ. రచయిత · తాడి వెంకట కృష్ణారావు. వెల: నాలుగు రూపాయలు. ప్రచురణ శ్రీ వల్లి కేవమ్స్, హుమాయూన్‌నగర్, హైదరాబాద్—28)

— బి యస్.

జనవాక్యం

కాకతీయ శిల్ప కళాఖండాలు

వరంగల్‌లో కాకతీయ విశ్వవిద్యాలయం ఏర్పాటును గురించి తరచు మాట్లాడడం జరుగుతున్నది. కాని చరిత్ర ప్రధానమైన ఈ నగరం సందర్శించినవారు, అద్భుతమైన శిల్పాలను చూసి ఆశ్చర్యపడ్డారు. దురదృష్టవశాత్తు, వీటిని వరంగల్‌లోని ఒక మూలకి ప్రాంతంతో ప్రదర్శించడం జరిగింది.

అద్భుతమైన కాకతీయులనాటి శిల్పకళాఖండాలు వందల ఎళ్ళుగా ఎట్టి రక్షణలేకుండా ప్రకృతి దయాదాక్షిణ్యాలపై ఆధారపడివున్నవి. కాని వాటిని సంరక్షించేందుకు ఇంతవరకు ఎట్టి చర్య గైకొనలేదు ఎట్టణ ప్రముఖులుకాని. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంకాని పేచీపట్ల శ్రద్ధచూపుతున్నట్టు కనపడదు. కళాఖండాల చౌర్యం లాభకరమైన వ్యాపారం అయిన ఈ రోజులలో, ఈ విధంగా రక్షణలేకుండా వదిలివుండడంవల్ల, కొంత కాలానికి ఏమీ మిగలబోవనే భయం సహజంగా కలుగుతున్నది.

వరంగల్‌కోటలో చెల్లా చెదరుగా పడివున్న ఈ శిల్పాలను సేకరించి ఒక మ్యూజియం ఏర్పాటు చేసినట్టయితే, రాబోయే కాకతీయ విశ్వవిద్యాలయం చరిత్ర విద్యార్థులకు ఇది

'రాజీనామా కైనా సిద్ధమే కాని వాత్తిడి పై అసెంబ్లీల రద్దుకు అంగీకరించబోను'

ప్రధాని శ్రీమతి గాంధి విస్పష్ట ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 2— బీహార్ రాష్ట్రంలో సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఉద్యమం ఉధృతం అయిన బీహార్ అసెంబ్లీని తాము రద్దు చేయబోమని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నిన్న విస్పష్టంగా ప్రకటించారు.

రాష్ట్ర శాసనసభ రద్దుచేసే అంశాన్ని తృణీకరిస్తూ ప్రధానిగా రాజీనామా కయినా సిద్ధమే కాని ఇటువంటి కోర్కెలకు తల వొగ్గడం జరుగదని పేర్కొన్నారు.

గుజరాత్ అసెంబ్లీని రద్దు చేసి పెద్ద తప్పిదాన్ని చేశానని. అటువంటి తప్పునే మరొకసారి చేయబోనని ప్రతిన చేశానని ఆమె అన్నారు.

క్షత్రపతి శివాజీ పట్టాభిషేకం త్రిశత వార్షిక ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఒక సభలో ప్రసంగిస్తూ శ్రీమతి ఇందిరా గాంధి. బీహారు అసెంబ్లీని. పార్లమెంటును రద్దు చేయాలని కొందరు కోరారని. అయితే దానిని అంగీకరించడానికి తాము సిద్ధంగా లేమని చెప్పారు.

ఒకసారి ఎన్నికలలో ప్రజలు ఎన్నుకొన్న అసెంబ్లీని రద్దు చేయడానికి ఎవరికీ హక్కులేదని ప్రధాని అన్నారు.

తాను ప్రధాని పదవిలో వున్నంతకాలం దేశంలో ఏ రాష్ట్ర శాసనసభనూ వాత్తిడితో బెదరింపులతో రద్దుచేయడానికి అంగీకరించబోనని ప్రధాని స్పష్టంచేశారు.

గతంలో అసెంబ్లీలను రద్దుచేయడం పెక్కుసార్యాయాలు జరిగిందని. ఇకముందు కూడా రద్దుచేయడం జరుగుతుందని. అయితే కొన్ని స్వార్థపూరిత రాజకీయ వర్గాలు అకస్మికంగా తెచ్చు వాత్తిడులను బట్టి రద్దు చేయడం జరుగబోదని అన్నారు.

ప్రజాస్వామ్య విధానాలద్వారా రాష్ట్ర అసెంబ్లీలను ప్రభుత్వాలను ప్రజలు ఎన్నుకొనడం జరిగిందని పేర్కొంటూ, రాష్ట్ర అసెంబ్లీలను రద్దుచేయాలని ప్రారంభించే ఆ దోళనలను, ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమాలుగా ఎలా అభివర్ణిస్తారో అర్థం కాని విషయం అని ప్రధానిఅన్నారు.

ప్రపంచంలో పటిష్టమైన దేశంగా రూపొందడంలో విదేశీ, స్వదేశీ శక్తులు ఏవికూడా ఇండియాను విరోధించరాదని ప్రతివారికీ తెలిసి రావాలి" అని శ్రీమతి గాంధి పేర్కొన్నారు.

అవినీతి, అక్రమరాజకీయ, అక్రమలాభార్జన యన్నగు అంశాలపై ప్రభుత్వానికి, అందోళన వాదులకు మధ్య అభిప్రాయ భేదాలు లేవని ప్రధాని అన్నారు. ఈ సమస్యల పరిష్కారంలో మనందరికి అనాసక్తి వుంది అని ఆమె చెప్పారు.

"రాజకీయ పక్షాల మధ్యకే కాకుండా, రాజకీయ పక్షం నాయకులు, ప్రజల మధ్య కూడా ఈ సమస్యలపై చర్చలకు నేను కోరతాను. మనకు ఓట్లువేసిన వాళ్ళు కూడా ఇటువంటి సమస్యలపై జరిగే చర్చలలో పాల్గొనాలి" అని ఆమె అన్నారు.

"మేము ఇతరుల అభిప్రాయాలు వినడానికి సిద్ధంగా వున్నాము అలాగే మా అభిప్రాయాలు వివరిస్తాము" అని శ్రీమతి గాంధి చెప్పారు.

ఇటువంటి ఆందోళనలు, ఉద్యమాలు ప్రజాస్వామ్య వ్యవస్థను బలపరచకపోగా, దాని ప్రేళ్ళను పెకలిస్తాయని ఆమెఅన్నారు. ఇటువంటి ఉద్యమాలలోపాల్గొనని వారు దేశ భక్తులు కాదనడం సరికాదు అని శ్రీమతి గాంధి చెప్పారు.

ప్రధాని వ్యతిరేక నినాదాలు

తొలుత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి అసంఖ్యాకంగా హాజరైన ప్రజల నుద్దేశించి ప్రసంగించడానికి లేచి నిలబడగానే కొందరు స్త్రీలు ఇందిరా గాంధి వ్యతిరేక నినాదాలు చేయడం ప్రారంభించారు. అయితే మహిళా పోలీసుల బృందం వినాదాలు చేసేవారిని చుట్టుముట్టి, వారిని నిశ్శబ్దంగా వుంచింది

సభ జరుగుతున్న ఎర్రకోట ఎదురుగా వున్న ఒక రోడ్డునుంచి ప్రధాని ప్రసంగిస్తున్నంతసేపూ కొందరు వ్యక్తులు నిల్లి కూతలు, తప్పట్లు సాగించారు.

అయినా ప్రధాని వాటిని లక్ష్యపెట్టకుండా తమ ప్రసంగాన్ని కొనసాగించారు. ఇలా గోంచేస్తూ, తన సభలను భగ్నం చేయాలని చూసే ఈ వ్యక్తులు అక్రమ లాభార్జనపరులు, బ్లాక్‌మార్కెటీర్లకు సంబంధించిన వారని ప్రధాని అన్నారు.

'ప్రధానితో చర్చలు విఫలం'

—శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ప్రకటన

న్యూఢిల్లీ నవంబర్ 2 — బీహార్‌లో తాను నడుపుతున్న ఉద్యమాన్ని మరింత తీవ్రంగా కొనసాగించడం జరుగుతుందని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధితో నిన్న 90 నిమిషాలపాటు చర్చలు జరిపిన అనంతరం సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ప్రకటించారు.

"ప్రధానితో ఎలాంటి అంగీకారం కుదర లేదు. నేను సంతోషంగా ఎలా వుంటాను?" అని ఆయన విలేకరులతో చెప్పారు.

"నవంబర్ నాలుగున ఢిల్లీలో బందంటి బీహార్ ఉద్యమం తదుపరి దశలను నూతనోత్సాహంతో నిర్వహించి తీరాలి. ఉద్యమంలో వెనుకడుగు అన్నది వుండదు. ఎంత రెచ్చగొట్టబడినా మన పోరాటం శాంతియుతంగా కొనసాగాలని మనం గుర్తుంచుకోవాలి" అని శ్రీ నారాయణ్ పత్రికలకు విడుదలచేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఎవరి దొరవపై ఈ సమావేశం జరిగిందీ అని ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పడానికి ఆయన నిరాకరించారు.

ఈ సంవత్సరం ఫిబ్రవరి 15 వ తేదీన ప్రధానితో శ్రీ జయప్రకాశ్ నారాయణ్ జరిపిన సమావేశం తరువాత జరిగిన రెండవ సమావేశం ఇది

బీహార్ ఉద్యమాన్ని విరమించవలసిందని పదేపదే శ్రీ జయప్రకాశ్‌కు విజ్ఞప్తి చేస్తున్న కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ నిన్న జరిగిన సమావేశంలో వివరించి 90 నిమిషాలపాటు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో ఎక్కువ సమయం నాయకు లిరువురూ తమ తమ వైఖరులను గురించి వివరించడానికే సరిపోయింది. బీహారులో పరిస్థితిని గురించి, దానిని ఎదుర్కొనడానికి తాను గైకొన్న చర్యల గురించి శ్రీ నారాయణ్ ప్రధానికి వివరించారు.

బీహారు అసెంబ్లీ సస్పెన్షన్ లేదా రద్దు కాకుండా ఏదన్న మార్గాన్ని సూచించవలసిందని ప్రధాని శ్రీమతి గాంధి తదుపరి శ్రీ జగజీవన్‌రామ్ శ్రీ జయప్రకాశ్‌ను అడిగినట్టు తెలుస్తున్నది.

ఇరువురుతో సమావేశానికి తగిన ప్రాతిపదిక వుండదని శ్రీ జయప్రకాశ్ సమాధానం చెప్పినట్టు తెలుస్తున్నది.

ఒకవేళ అసెంబ్లీని సస్పెండ్ చేసినా, దానిని వచ్చే ఎన్నికల వరకు సస్పెన్షన్‌లోనే వుండాలని శ్రీ జయప్రకాశ్ స్పష్టం చేశారు

బీహారు ఉద్యమంపై ప్రధాని తమకు సహకరించగావున్న ఆందోళనను వ్యక్తం చేశారని శ్రీ నారాయణ్ ఈ ప్రకటనలో పేర్కొన్నారు

శ్రీ గఫూర్ మంత్రివర్గం రద్దుచేయడం, బీహారు అసెంబ్లీ రద్దులోపాటు ప్రజాస్వామ్యం, ఎన్నికల సంస్కరణలు అనేటి విద్యా సంస్కరణలు మున్నగు అనేక అంశాలను గురించి తాను ప్రధానికి వివరించినట్టు శ్రీ నారాయణ్ పేర్కొన్నారు.

తదుపరి ఇక్కడి అఖిలభారత వైద్య శాస్త్ర సంస్థలో వైద్యపరీక్ష చేయించుకున్న శ్రీ జయప్రకాశ్‌ను జనసంఘం అధ్యక్షుడు శ్రీ ఎల్. కె. అద్వానీతోసహా పెక్కుమంది ప్రతిపక్ష నాయకులుకలుసుకున్నారు.

శ్రీమతి గాంధితో తాను జరిపిన చర్చల ఫలితాలను గురించి శ్రీ నారాయణ్ వారికి చెప్పినట్టు తెలుస్తున్నది.

హఠాత్తుగా జరిగిన ఈ సమావేశం పట్ల కొందరు ప్రతిపక్ష నాయకులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

శ్రీ జయప్రకాశ్ ప్రకటన పూర్తి పాఠం

ప్రధానితో సమావేశం జరిపిన అనంతరం సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ పత్రికలకు విడుదల చేసిన ప్రకటన పూర్తి పాఠం:

"నేను ప్రధానిని ఈరోజు ఉదయం కలుసుకున్నాను. ఈ ఇంటర్వ్యూ 90 నిమిషాలపాటు జరిగింది. చివరి అరగంటలో వ్యవసాయ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్‌కూడా మా సమావేశంలో పాల్గొన్నారు. బీహార్ ఉద్యమంపై ప్రధాని తమ కున్న సహజ ఆందోళనను వ్యక్తం చేశారు. వివిధ రాష్ట్రాలకు ఆ ఉద్యమం ప్రాకే అవకాశాలపట్లకూడా ఆమె ఆందోళన వ్యక్తంచేశారు ప్రధాన్యాల్పం. ఎన్నికల సంస్కరణలు అనేటి సూత్రంగా రాజకీయరంగంలో అవినీతి, విద్యా సంస్కరణలు మొదలైన అంశాలను శ్రీ గఫూర్ మంత్రివర్గం లొంగింపు బీహార్ అసెంబ్లీ రద్దువంటి విషయాలతో పాటు ప్రధానికి నేను వివరించాను.

"దేశంలో అలముకొని వున్న తీవ్రమైన సంక్షోభ పరిస్థితులపట్ల కూడా ఆమె దృష్టిని నేను సళ్ళించారు. ప్రజాస్వామ్య సంస్థలలో, ప్రజాస్వామ్య విధానాలలో ప్రజల విశ్వాసం నిలిచివుండాలంటే ఈ పరిస్థితిని లొంగిందడానికి అత్యవసరంగా గైకొనవలసిన చర్యల అవసరాన్ని గురించి ఆమెకు నేను వివరించాను.

"ఈరోగ, నవంబర్ నాలుగ తేదీన ఢిల్లీలో బందంటి కార్యక్రమాలతోసహా బీహారు ఉద్యమంలో రెండవ దశ మరింత తీవ్రంగా, పాతధోరణులతో కొనసాగుతుంది. ఈ ఆందోళనలో మొదటిదశ అన్నది వుండదు. ఎటువంటి తీవ్రమైన రెచ్చగొట్టే ధోరణులు ఎదురైనా చురుకుగా పోరాటాన్ని శాంతియుతంగా కొనసాగించాలన్నది కూడా గుర్తుంచుకోవాలి."

శ్రీ బిజూ పట్నాయక్ నివాస భవనాలపై దాడులు

రాజకీయంగా కక్ష సాధించే చర్య అని విమర్శ

న్యూఢిల్లీ, నవంబర్ 2—ఢిల్లీ, కలకత్తా, భువనేశ్వర్ ఇతర చోట్ల తన నివాస భవనాలపై అదాయపన్ను అధికారులు మొన్న దాడిజరపడం "రాజకీయంగా కక్ష సాధించడానికి" అని భారతీయ లోక్‌దళ్ నాయకులు శ్రీ బిజూ పట్నాయక్ ఆరోపించారు.

తాను యూరప్ లో పదిరోజులపాటు పర్యటననుంచి నేడు తిరిగివచ్చిన తరువాత ఈ దాడుల విషయం తనకు తెలిసిందని అన్నారు

బి ఎల్. డి. పార్టీకి చెందిన 1.5 లక్షల రూపాయలను తన ఢిల్లీ నివాస భవనం నుంచి అదాయం పన్ను అధికారులు తీసుకెళ్ళారని. పార్టీ కోశాధికారి సర్టిఫికెట్ యిస్తే ఆ నిధిని తిరిగి యిచ్చివేయగలమని అధికారులన్నారని తెలిపారు

ఈ సొమ్మును తిరిగి యివ్వకపోతే పార్టీ కోర్టుకు వెళ్ళగలదని అన్నారు.

బీహార్ రాష్ట్రంలో నిరాశా నిస్పృహల తొలగింపుకు కృషి

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బారువా ఉద్ఘాటన

బొంబాయి, నవంబరు 2— నిరాశా నిస్పృహలను తొలగించడానికి, అరికట్టి పారద్రోలడానికి. రాష్ట్రంలో విద్యా వ్యవస్థను సంస్కరించడానికి ఎన్నో చర్యలు గైకొనవలసిన అవసరం వున్నదని బీహార్‌లో శ్రీ జయప్రకాశ్ ఉద్యమాన్ని విమర్శించిన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. కె. బారువా అంగీకరించారు.

నిన్న ఇక్కడ విలేకరులను కలుసుకునే కార్యక్రమంలో ప్రసంగిస్తూ శ్రీ బారువా, బీహార్ ఉద్యమాన్ని రాష్ట్రంలో అధిక సంఖ్యాక ప్రజలు సమర్థించడంలేదని అన్నారు. కేవలం పట్టణ ప్రాంతాల పౌరులే ఈ ఉద్యమాన్ని సమర్థిస్తున్నారని ఆయన చెప్పారు.

అసెంబ్లీ లోగదే మూడు వర్యాయాలు రద్దయిందని. అందువల్ల అసెంబ్లీ రద్దు అన్నది పెద్ద అంశం కాబోదని శ్రీ బారువా చెప్పారు.

బీహార్ అసెంబ్లీలోని మొత్తం 319మంది సభ్యులలో కాంగ్రెసు సభ్యులు కేవలం 182 మందేనని ఆయన చెప్పారు. ఇంతవరకు కేవలం 30 మంది శాసనసభ్యులే రాజీనామా చేశారు. ప్రతిపక్ష సభ్యులందరు రాజీనామాచేస్తే అసెంబ్లీ అదే రద్దు అవుతుంది అని ఆయన చెప్పారు.

తాము కాంగ్రెసులో చేరేందుకు అలుపతిరిగకుండనిదని పాట్నాలోవుండగా 14 మంది బీహార్ సంస్థా కాంగ్రెసు లెజిస్లేచర్లు తనను కోరారని శ్రీ బారువా వెల్లడించారు.

ఇంటర్నేషనల్ యెయిర్ కాంగ్రెసు నాలుగు రోజుల సమావేశం డిసెంబర్ రెండవ తేదీన న్యూఢిల్లీలో ప్రారంభమౌతుంది.

సభలు-సమావేశాలు

హైదరాబాద్, నవంబరు 2— రాష్ట్ర మదరాసా యూత్ అసోసియేషన్ సమావేశం రేపు ఉదయం 11.00 గంటలకు ఇక్కడ మదరాసా పరిసరాల కార్యాలయంలో జరుగుతుంది.

*

హైదరాబాద్, నవంబరు 2— ఈ నెల నవంబర్ తేదీన ఇక్కడ విదేశవస్త్రాల బహిష్కరణలో జరిగే ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ టీచర్స్ ఎడ్యుకేటర్స్ మహాసభను రాష్ట్ర హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ గోపాలరావు ఎక్బోటే ప్రారంభిస్తారు.

మూఢ నమ్మకానికి పరాకాష్ఠ

హైదరాబాద్, నవంబర్ 2— తనకు విషం ఇవ్వడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పిన డ్యోలిష్యాన్ని మూఢంగా నమ్మిన ఒక వ్యక్తి, తనకు భోజనం పెట్టడానికి నిర్దేశపడిన తన ఆఫీసర్‌ను కత్తితో పొడిచాడు. ఈ సంఘటన మొన్న కాకినాడలో జరిగింది.

ఇంటెలిజెన్స్ డిపార్టుమెంటులో వాకో అనే వ్యక్తి డ్రైవరుగా పని చేస్తున్నాడు. అతని జన్మస్థానం అయిన కేరళనుంచి కొన్ని రోజుల క్రితం వచ్చిన ఉత్తరాలలో వాకోకు విషం ఇవ్వడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని జ్యోతిషం చెప్పడం జరిగింది. దానితో అతను డీలాపడిపోయి, తిండి తినడం తగ్గించి పనిచేయడం మానివేశాడు.

మొన్న అతని పై అధికారి అయిన డిప్యూటీ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ శ్రీ వి. నారాయణరావు వాకోకు భోజనంపెట్టి, అతని కుటుంబ క్షేమాన్ని గురించి సరాసరి అడిగారు అయితే భోజనంలో విషం కలిపారేమోనన్న అనుమానంతో వాకో శ్రీ నారాయణరావుకు కత్తితో పొడిచాడు, ఆయనను కాకినాడ ప్రభుత్వ వైద్యశాలలో చేర్చారు. వాకోను అడ్డుకొనబోయిన శ్రీ నారాయణ రావు కుమారునికి కూడా స్వల్ప గాయాలు తగిలాయి.

శ్రీ చలసాని హత్య కేసు విచారణ ప్రారంభం

బందరు జిల్లా కోర్టులో

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బందరు, నవంబరు 2 — ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ చలసాని వెంకటరత్నం హత్యకేసు విచారణను నిన్నఇక్కడ జిల్లా అదనపుజడ్జి ప్రారంభించారు శ్రీ వెంకటరత్నాన్ని 1972 మార్చి 19వ తేదీన విజయవాడలో హత్యచేయడం జరిగింది.

ఈ హత్య కేసులోని 18 మంది ముద్దాయిలలోను మొదటి ముద్దాయి శ్రీ వంగవీటి రాధాకృష్ణ అయిదు రోజుల క్రితం విజయవాడలో హత్యచేయబడ్డారు లరవ ముద్దాయి ప్రముఖస్వామికూడా చాలాకాలం క్రితం హత్యచేయబడ్డారు. మిగిలిన 16 మంది ముద్దాయిలు నేడు కోర్టుకు హాజరయ్యారు

నిన్న విచారణలో శ్రీ వెల్లంకి శ్రీనివాసరావు, శ్రీ వి.దేవసహాయం అనేవారిని ప్రాసిక్యూషన్ తరపు సాక్షులుగా విచారించడం పూర్తయింది. ప్రాసిక్యూషన్ తరపున అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ సి. నాగేశ్వరరావు నాయుడు, ముద్దాయిల తరపున న్యాయవాదులు శ్రీ గారిరెడ్డి బ్రహ్మయ్య నాయుడు, శ్రీ వెంగటే రావయ్య హాజరయారు.

ఉదయం పదిగంటలనుంచి జిల్లాకోర్టు ఆవరణ ఈ కేసు విచారణను చిలకిడాయని వచ్చినవారితో కిటకిటలాడిపోయింది శాంతి భద్రతలను కాపాడేందుకు బందరు పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ కె.ఎస్.ఎస్. రెడ్డి పట్టణ ప్రధాన వీధులలో సాయుధ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

'విప్లవం అనేమాటవిని మోసపోవద్దు': యువకులకు ప్రధాని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబర్ 2— నిర్మాణాత్మకమైన లక్ష్యం లేని విప్లవాల కోసం చేసే విజ్ఞాపనలతో తప్పు త్రోవ పట్టవద్దని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు యువకులను హెచ్చరించారు.

ఇక్కడి అంబేద్కర్ స్టేడియంలో యువజన సదస్సులో ప్రసంగిస్తూ శ్రీమతి గాంధి విప్లవం అనే మాట పట్ల సహజంగా యువకులకు ఆకర్షణ వుంటుందని. అయితే నిర్మాణం లక్ష్యంగా కల్గిన ఏ విప్లవం అయినా దేశ పురోగతిని అడ్డుకుంటుందన్న విషయాన్ని యువకులు అర్థం చేసుకోవాలని అన్నారు.

జాతీయ స్వయం క్రమశిక్షణాదినాన్ని పాటించడానికిగాను ఢిల్లీ అనువ్రత సమితి వారు ఈ సదస్సు ఏర్పాటు చేశారు

యువకులు క్రమశిక్షణా ధోరణిని అలవరచుకోవాలని. అలా అయితే వారు దేశానికి మంచి నాయకత్వం ప్రసాదించగలరని శ్రీమతి గాంధి ఉద్బోధించారు

అభివృద్ధిని అడ్డగించే ఎన్నో సమస్యలనుదేశం ఎదుర్కొంటున్నదని ఆమె అన్నారు. ఒకవేళ దేశంలో కొరతవుంటే, పరిస్థితిని విషమించేసే పరిస్థితులను మనం తయారుచేయాలనడం దాని అర్థంకాదు' అని ఆమె అన్నారు

ఆచార్య తులసి ప్రారంభించిన అనువ్రత ఉద్యమాన్ని ఆమె శ్లాఘించారు.

"మొత్తం రాష్ట్రాన్ని ఒకే మండలంగా పరిగణించాలి"

మండపేటలో కిసాన్ సదస్సు విజ్ఞప్తి

కాకినాడ, నవంబర్ 2 — మొత్తం రాష్ట్రాన్ని ఒకేఆహార మండలంగా పరిగణించాలని జిల్లాలో ఎక్కడైనా తాను పండించిన ధాన్యాన్ని విక్రయించుకునే స్వాతంత్ర్యం రైతులకు ఇవ్వాలని. ఇక్కడికి 45 కిలోమీటర్ల దూరంలోని మండపేటలో జరిగిన కిసాన్ సదస్సు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది

(మిగతా 5 వ కాలంలో)

విజయవాడ పట్టణ సమస్యలు

డాక్టర్ చలపతిరావు వివరణ

విజయవాడ, నవంబరు 2— విజయవాడ పౌరుల సమస్యలను గురించి డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు ఒక ప్రకటనలో ఇలా వివరిస్తున్నారు:

విజయవాడ పట్టణం రాష్ట్ర రాజధాని నగరం కాకపోయిన రాష్ట్రానికి జీవనాడి వంటిదిగా పేరుపొందింది. పట్టణ జనాభా శీఘ్రగతిని పెరిగిపోతున్నది. అయితే దీనికు అభివృద్ధి మాత్రం దానికి లగినట్లుగా లేదు. పట్టణ జనాభాలో సగంమందికి సరైన మంచి నీరు అందుబాటులో లేదు ఘనగృహమలకు నీటి పారుదల వదకం దక్కు అందటికి అమలు జరుగలేదు. వారిపట్ల ఏర్పాట్లు చేయడంగా వున్నాయి పారుదల పన్నుతో పోషి పన్నుల భారాన్ని భరిస్తున్నప్పటికి మునిసిపాలిటీ అదాయ పరిధిలో అంతంత మాత్రంగానే వున్నది.

"ఇక్కడి గవర్నమెంటు అనుసరిస్తున్న ఇంకా అలూరా హెడ్‌వర్క్సును అనుసరిస్తూ స్థానిక గవర్నమెంటు కారణానికి లభ్యమవడేవన సమస్య వుండనే వున్నది ఇక్కడ పి జి కోర్సులు లేనేలేవు.

"విజయవాడ పట్టణానికి రవాణా సౌకర్యాల విషయంలో కొత్త ఇబ్బందులు తలెత్తాయి రైల్వే అధికారులు విజయవాడ నుంచి హౌరా వరకు మెయిల్ ట్రెయిన్‌లో పెట్టి రిజర్వేషన్లను కల్పించబడిన బోగీలను రద్దు చేశారు. ఇండియన్ ఎయిర్ లైన్సు కార్పొరేషన్ ఇక్కడి గన్నవరం విమానాశ్రయానికి విమానం రాకపోకలను రద్దు చేయడం ద్వారా ఎయిర్‌వేస్ నుంచి విజయవాడ పట్టణం నేడు దెబ్బతిన్నది.

"ఇలాగు పండవన్న ప్రజాధికులు ఛార్జి అయిన తరువాత కూడా విజయవాడ పట్టణ పరిస్థితులు ఇలా విడింగా రచయితలుచేసిం అత్యంత విచారకరం.

రాష్ట్ర ఉత్తర కోస్తాసమీప పాల్గొంటుంటోని మన ప్రజలిచ్చిన పట్టణ పరిస్థితుల గురించి పట్టించుకోనందుకు వారికి గల కారణాలు అంతర్గతంగా ఇక పైనా పట్టణ వర్తకులు పట్టణ అధికారులు పెంటనే లగు చర్యలు తీసుకోవాలని వారికి విజ్ఞప్తి చేస్తున్నాను

(రేపటి సంచికలో నిర్మిస్తున్న ఇడిక్రిస్ ప్రాజెక్టులో 1971 చివర్లో విద్యుత్తు ఉత్పత్తి ప్రారంభం కాగలదని భావిస్తున్నట్టు చెప్పడం వార్త

(10 వ కాలం తరువాయి)

"హోటల్ యజమానుల వాదనలు తప్పు": విశాఖ వినియోగదారుల మండలి ఆరోపణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విశాఖపట్నం, నవంబరు 2— హోటళ్ళలో రెండువందలకు ధరలు పెంచడంతగ్గించడంలో ఆలస్యానికి ప్రజలిచ్చిన విశాఖ హోటల్ యజమానుల సంఘం చేసిన ప్రకటనను వినియోగదారుల మండలి ఖండించింది. హోటల్ యజమానులు చూపుతున్న కారణాలు అప్పటికే ఎటించేసిగా ఉన్నాయని అభిప్రాయపడింది

మండలి కార్యదర్శి [illegible] ప్రకటనపై, పెరుగుదల రద్దుచేయడంతో ధరలు 20 శాతం తగ్గాయని. స్వల్ప మార్కెట్‌లో పండదారు ధరలు 20 శాతం తగ్గినవని పేర్కొన్నారు. అలాగే బియ్యం కాయలు, పిండివంటల ధరలు [illegible] సవరించుకున్నారని. ఇండియన్ కాఫీ హౌజ్ ధరలు ఏడాది స్థాయిలోనే కొనసాగుతున్నవని వారన్నారు.

హోటల్ యజమానులు చాలా పోటీని [illegible] పెంచడంతో ప్రస్తుతపైన ధరలు పెంచినట్లు [illegible] తెలిపారు. తగ్గింపు [illegible] ధరలు 20 శాతం తగ్గించి [illegible] తగ్గించిన [illegible] అన్నారు. ఇండియన్ కాఫీ హౌజ్ ధరలు ఏడాది స్థాయిలోనే కొనసాగుతున్నవని వారన్నారు.

హోటల్ యజమానులు చాలా పోటీని [illegible] ప్రస్తుతపైన ధరలు పెంచినట్లు [illegible] తెలిపారు. తగ్గింపు [illegible] ధరలు 20 శాతం తగ్గించి [illegible] తగ్గించిన [illegible] అన్నారు.

తగ్గింపు సక్రమంగా చేయడం కూడా జరుగుతుంది.

వాణిజ్యం విషయంలో దీర్ఘకాల సహకారం అవసరం ఉండాలని ఉభయులు అంగీకరించారు.

ఉభయ దేశాల మధ్య వ్రస్తుత వాణిజ్యాన్ని విస్తరింపజేయాలని వారు కోరారు.

పశ్చిమ గోదావరిలో 90 వేల ఎకరాలకు అదనంగా నీరు

దాళ్వాకు సప్లయి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఏలూరు, నవంబర్ 2—సాధారణంగా రెండవ పంటకు కేటాయించే రెండు లక్షల ఎకరాలకుతోడుగా 90 వేల ఎకరాలకు దాళ్వాకు గోదావరి పశ్చిమడెల్టా నుంచి నీరు సప్లయి చేయడం జరుగుతుందని అధికార వర్గాలద్వారా తెలియవచ్చింది.

ఈ వార్త రైతులకు హర్షదాయకం. ఇంతకు పూర్వం నిర్ణయించిన ప్రకారం 46,800 ఎకరాలకు అదనంగా నీటి సప్లయి చేయాలని ఉద్దేశించారు

కృష్ణా తూర్పు డెల్టా కింద పశ్చిమ గోదావరి జిల్లాలో పదకొండువేల ఎకరాలకు నీరు సప్లయి చేసారు రెండు డెల్టాలకింద ఫిబ్రవరి 25 వ తేదీవరకు నీటి సప్లయి వుంటుంది.

ఇండియా, హంగరీలమధ్య వాణిజ్య ఒప్పందం: ఢిల్లీలో సంతకాలు

న్యూఢిల్లీ, నవంబరు 2 — ఆర్థిక, శాస్త్ర, సాంకేతిక సహకారానికి సంబంధించిన సంయుక్త కమిషన్ ప్రథమ సమావేశంలో అంగీకరించిన అంశాలకు సంబంధించిన ఒక ఒప్పందంపై ఇండియా, హంగరీలు నేడు సంతకాలు చేశాయి. సంయుక్త కమిషన్ సమావేశం నే డిక్కడ ముగిసింది.

ఆ ఒప్పందంపై భారతదేశం తరపున పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ టి. ఎ పాయ్, హంగరీ ప్రతినిధివర్గ నాయకుడు గ్యూలా హర్గాస్ సంతకాలు చేశారు. ఉభయ దేశాల మధ్య హర్గాస్ సహకారం, వాణిజ్యహర్షిడి పరిశీలన సమర్థంగా నిర్వహణకు ఇది ప్రారంభంగా పుంటుందని ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు.

10 కోట్ల రూపాయల విలువ జేసే మైక్రోవేవ్ కమ్యూనికేషన్ పరికరాల కోసం భారతదేశం ఇచ్చిన ఆర్డర్లను త్వరితంగా అమలు జరపడానికి హంగరీ అంగీకరించినట్టు ఆ ఒప్పందంలో పేర్కొన్నారు.

భారతదేశం నుంచి సంప్రదాయకంగా దిగుమతి చేయనివే వస్తువులుకాని వాటిని, తయారుచేసిన సరుకులు ఎక్కువగా దిగుమతి చేసుకోవానికి హంగరీ అంగీకరించింది

హంగరీయన్ మంత్రి డాక్టర్ గ్యూలా హార్గాస్, వాణిజ్య శాఖ మంత్రి శ్రీ డి. పి. యాదోపాధ్యాయ మధ్య నే డిక్కడ జరిగిన చర్చల ఫలితంగా ఈ ఒప్పందం రూపొందింది.

భారత దేశపు దాన్యపు అవసరాలకు అనుగుణంగా భారత దేశానికి ఎగుమతులను అంగీకరించింది దానికి తగ్గట్టుగా ధరలు పెంచిన వైజాగ్ హోటళ్ళలో ధరలు రాష్ట్రంలో ఇతర హోటళ్లకన్న అధికమని, విద్యార్థుల న్యాయత, పరిమాణం దృష్టిలో ఉంచుకుంటే రాష్ట్రంలోని ఇతర హోటళ్ళన్ను ధరలు ఎక్కువని కౌన్సిల్ జరిపిన సర్వేలో వెల్లడైంది.

తాము పరిశీలించిన 20 హోటళ్ళలో, ఏకరేకరం తినుబండారాలకు వైజాగ్‌లోను, విజయవాడలోను 20 నుంచి 40 శాతం ఎంత వేదా వుందని కౌన్సిల్ వివరించింది

హోటల్ యజమానుల వైఖరిని కౌన్సిల్ ఖండిస్తూ విద్యార్థులు, కార్మిక సంఘాల ప్రతినిధులతోపాటు ఉమ్మడి వర్తకాల పరిశీలన కమిటీ, హోటల్ యజమానులతో చర్చలు జరపవలసిందిగా లంగరీంచింది.

"హోటల్ యజమానుల వాదనలు తప్పు": విశాఖ వినియోగదారుల మండలి ఆరోపణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విశాఖపట్నం, నవంబరు 2— హోటళ్ళలో రెండువందలకు ధరలు పెంచడంతగ్గించడంలో ఆలస్యానికి ప్రజలిచ్చిన విశాఖ హోటల్ యజమానుల సంఘం చేసిన ప్రకటనను వినియోగదారుల మండలి ఖండించింది. హోటల్ యజమానులు చూపుతున్న కారణాలు అప్పటికే ఎటించేసిగా ఉన్నాయని అభిప్రాయపడింది

మండలి కార్యదర్శి [illegible] ప్రకటనపై, పెరుగుదల రద్దుచేయడంతో ధరలు 20 శాతం తగ్గాయని. స్వల్ప మార్కెట్‌లో పండదారు ధరలు 20 శాతం తగ్గినవని పేర్కొన్నారు. అలాగే బియ్యం కాయలు, పిండివంటల ధరలు [illegible] సవరించుకున్నారని. ఇండియన్ కాఫీ హౌజ్ ధరలు ఏడాది స్థాయిలోనే కొనసాగుతున్నవని వారన్నారు.

హోటల్ యజమానులు చాలా పోటీని [illegible] ప్రస్తుతపైన ధరలు పెంచినట్లు [illegible] తెలిపారు. తగ్గింపు [illegible] ధరలు 20 శాతం తగ్గించి [illegible] తగ్గించిన [illegible] అన్నారు.

తగ్గింపు సక్రమంగా చేయడం కూడా జరుగుతుంది.

వాణిజ్యం విషయంలో దీర్ఘకాల సహకారం అవసరం ఉండాలని ఉభయులు అంగీకరించారు.

ఉభయ దేశాల మధ్య వ్రస్తుత వాణిజ్యాన్ని విస్తరింపజేయాలని వారు కోరారు.

విజయవాడ హత్యల కేసు: ఇద్దరి అరెస్టు

విజయవాడ, నవంబర్ 3 — శ్రీ వంగవీటి రాధాకృష్ణమూర్తి మరి నలుగురి హత్య కేసుల సందర్భంగా పోలీసులు నీ పి.ఐ.కు చెందిన ఉప్పలపాటి రామచంద్రరావు, పి వెంకటేశ్వరరావు అనే వారిని నేడు అరెస్టు చేశారు.

నిందితులపై పోలీసుల గాలింపు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 2—విజయవాడలో ఇటీవల జరిగిన అయిదు హత్యల కేసు సందర్భంలో పోలీసులు పండ మందికిపైగా వ్యక్తులను ప్రశ్నిస్తున్నట్టు తెలుస్తున్నది.

ని

వరంగల్‌లో నేడే రాత్రి 7-30 గంటలకు
బ్రహ్మాండమైన ప్రారంభం

4-11-74 నుండి రోజూ 2 ఆటలు
సా॥ 6-30, రా॥ 9-30 గంటలకు. ప్రతి శని, ఆది, మంగళ, గురు 3-00 గంటలకు మ్యాటినీ కూడా కలదు.

న్యూ గ్రాండ్ సర్కస్

అనేక రమ్యతిరమ్యమైన రంగు రంగుల కాంతిలో విశ్వవిఖ్యాతిగాంచిన తమ్మన్ కళాకారుల శిక్షణలో తయారైన 200 మంది స్త్రీ, పురుష కళాకారులు. ఇంకా ఆఫ్రికా సింహములు, బెంగాల్ పులులు, ఏనుగులు, ఒంటెలు, కుక్కలు మొ॥ 100 పెంపుడు అడవి జంతువులు చేసే బ్రహ్మాండమైన ప్రదర్శనలు అన్ని వయసులవారికి కనువిందు.
నాలుగు ఏనుగులు శివపూజ చేయుట ఒక వింత ప్రదర్శన

Suvarna

ఆదివారం అనుబంధం

భావి పౌరుల ప్రతిభా విశేషాలకు దర్పణం

హైదరాబాద్‌లో అఖిల భారత బాలల సమ్మేళనం

ఆ బాలబాలికలలో ఉజ్వల భవిష్యత్తు కనిపించింది. సామర్థ్యం కనిపించింది. ఉత్సాహం కనిపించింది.

పెద్దలైన వారు-ఆ ఉజ్వల భవిష్యత్తును, ఆ సామర్థ్యాన్ని, ఆ ఉత్సాహాన్ని-క్రమశిక్షణతో రంగరించి చక్కగా తీర్చిదిద్దితే, వారిని పౌరులుగా నిర్మించినప్పుడు ఈ దేశం, ఈ జాతి, ఈ సంస్కృతి సమకాలీన ప్రపంచంలో శిఖరాగ్రాలను అందుకొంటాయి.

అక్టోబర్ 23వ తేదీ నుంచి నాలుగు రోజులపాటు దసరారోజులలో సమధికోత్సాహంతో అఖిల భారత తెలుగు బాలల మహోత్సవాలు ప్రభుత్వ ఆధ్వర్యంలో స్థానిక కేశవ స్మారక ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగాయి.

వందలాది బాలబాలికలు ఉత్సవాలలో పాల్గొన్నారు. వారు భవిష్యత్తులో రూపొందే విజ్ఞాన ఖనులు, శాస్త్రవేత్తలు, దేశభక్తులు, కవులు, చిత్రకారులు, గాయకులు, నటులు తెలుగుజాతికి గర్వకారకులయ్యేవారు.

ఉత్సవాలకు ఢిల్లీ, ఖరగ్‌పూర్, బొంబాయి, మదరాసు, బరంపురం, బెంగుళూరు నుంచి తెలుగు బాలబాలికలు 150 మంది వచ్చారు. వీరంతా రాష్ట్రం నలుమూలలనుంచిహోజ్జ్ఞనఅయిదువందలమంది బాలబాలికలతో కలసిమెలసివున్నారు. కలసి భోజనాలు చేశారు. కలసి ఆటలు ఆడారు. కలసి పాటలు పాడారు. కలసి విహారయాత్రలు చేశారు. కలసి కబుర్లు చెప్పుకున్నారు నవ్వుకున్నారు. మనమంతా తెలుగువారమే, మనది తెలుగుభాష అన్న ఏకతాభావాన్ని వ్యక్తంచేశారు. ఆటలలో పాటలలో మనమంతా భారతీయులం, మనది భారతజాతి అన్న విశాల స్వరూపాన్ని దృశ్యంగా చేశారు.

ఇతర రాష్ట్రాలనుంచి వచ్చిన తెలుగు బాలబాలికలు తమ స్థిరనివాసం చేసుకున్న రాష్ట్రాన్ని, భాషను, సంస్కృతిని తమదిగా చేసుకున్నారు. ఆ భాషలలో పాటలు పాడారు. ఆ సంస్కృతిని వ్యక్తం చేసే ఆటలూ ఆడారు.

హిందూ, ముస్లిం, సిక్కు, క్రైస్తవులు - ఎవరైతేనేమి "అంతా ఒక్కటే" అన్న జాతీయ సమైక్యతను ప్రబోధించే గేయానికి హైదరాబాద్ ఆంధ్ర బాలానంద సంఘం బాల బాలికలు అభినయం చేశారు.

విజయవాడ నుంచి వచ్చిన "బాలభారతి" బాలికలు "విశాల భారతి" నృత్య నాటికను రమణీయంగా ప్రదర్శించారు.

కాశ్మీర్‌నుంచి కన్యాకుమారివరకు వున్న ప్రాంతాల సంస్కృతులను వ్యక్తం చేసే విధంగా ఆ బాలికలు వేషధారణ చేసి, భావలు, ఆచార వ్యవహారాలు, కట్టు-బొట్టు వేరు వేరైనా-మనదంతా ఒకే జాతి. అదే భారత జాతి. మనమంతా కలిసివున్నప్పుడే విశాల భారతి-అని వారు విన్నత్వంలో ఏకత్వాన్ని విరూపించారు.

బెంగుళూరు తెలుగు బాలికలు "మాది కన్నడనాడు" కస్తూరి పరిమళాలను గుబాళిస్తున్నది. మంచిగంధంగాలి వీస్తున్నది' అంటూ కన్నడంలో వ్రాసిన పాటకు చేసిన నృత్యం వారి రాష్ట్రాభిమానాన్ని వ్యక్తం చేసింది.

బరంపురంనుంచి వచ్చిన బాలికలు "దశకటియా" అనే ఒడిశాకథను ఒరియా భాషలో చెప్పారు. మదరాసు బాలిక తమిళంలో వ్రాసిన "తిరుప్పావై"కి నృత్యంచేసింది.

సమ్మేళనంలో ప్రదర్శించబడిన "బతుకమ్మ" నృత్యం

ఈ రెండు ప్రదర్శనలు ఆ రాష్ట్రాల సంస్కృతిని వ్యక్తంచేశాయి

ఢిల్లీ, బొంబాయి, ఖరగ్‌పూర్‌లనుంచి వచ్చిన బాలబాలికలు వరుసగా హిందీ, మరాఠీ, బెంగాలీ పాటలు పాడారు. వారు తెలుగు పాటలుపాడారు.

వరంగల్లువారు "ఓరుగల్లు" వీరుల గాథలను ఉత్కంఠగా చెప్పారు నాగార్జునసాగర్ వారు "సాగర సౌధము" నృత్య నాటిక. ఎల్లందు, ఏలూరు గిరిజన బాలబాలకులు కోయ, గిరిజన నృత్యాలు ప్రదర్శించారు.

చిత్తూరు జిల్లా కరవాలకోట నుంచి వచ్చినవారు "అర్జునక్షణము" పౌరాణిక నాటికను, సికింద్రాబాద్ కేసరి బాలానంద సంఘంవారు "గౌతమబుద్ధ" చారిత్రక నాటికను, హైదరాబాద్ జవహర్ బాల భవన్ వారు "బాలవర్ధిరాజు" జానపద నాటికను ప్రదర్శించారు.

హైదరాబాద్ బాలబాలికలు మన ప్రజాకవివృద్ధిని వ్యక్తం చేసేవిధంగా 'కోలాటాన్ని', కిసాన్ నృత్యాన్ని, విజయనగరం వాణీ ఇకేతన్‌వారు గురజాడ వ్రాసిన 'కన్యక' గేయ నాటికను, కరీంనగర్ సరస్వతీ బాలానంద సంఘంవారు కందుకూరి వీరేశలింగం వ్రాసిన ప్రహసనం 'బలాత్కార గాన వినోద సభ'ను ప్రదర్శించారు.

ఆయా ప్రదర్శనలలో ఎంతో వైవిధ్యం కనిపించింది.

సిద్ధిపేట నుంచివచ్చిన అయిదేళ్ళబాలుడు చిరంజీవి మాణిక్యం— రాయబారంలోని కృష్ణుని వచ్చాలు అతిశ్రావ్యంగా, మాడ్యులేషన్స్‌తో పదివారు: ప్రేక్షకులకు సంభ్రమాశ్చర్యాలు కలిగించాడు. ఆ బాలుడు తన ప్లాన్ నాటక రంగానికి మాణిక్యమే కావాలని వలువురు ఆశీర్వదించారు.

హైదరాబాద్ తిలక్ బాలానంద సంఘానికి చెందిన చిరంజీవి ఎస్. జనప్ప అనే బాలుడు చేతి వేలితో ఒక జానపద గేయాన్ని ఈల పాటగా పాడాడు. మనకు మరొక "ఈలపాట రఘురామయ్య" వున్నాడనిపించాడు.

"పిల్లల లోకం" అన్న శీర్షికపై కవి సమ్మేళనం జరిగింది. అందులో పెద్దలతో పాటు బాలకవులు కూడా పాల్గొన్నారు ఆ బాలకవులు పెద్దల సరసన కూర్చొనగా-పెద్దన సరసన తెనాలి రామకృష్ణుడు కూర్చున్నట్టు అనిపించింది. రామకృష్ణుడు పెద్దన కవిత్వంలో తప్పులు పట్టేవాడట!

ఈ బాల కవులు గొంతెత్తి, తమ గేయాలను చదువుతుంటే పెద్దవారికీతీసిపోరన్నట్టు అనిపించింది. భవిష్యత్తులో పెద్దసాహిత్యకారులే వేసుకుంటారన్న ఆశకలిగింది. వారు విశ్వజనీనమైన సాహిత్యాన్ని సృష్టిస్తారని ఆశిద్దాం.

— శ్రీ పి. దామోదరస్వామి

పాక్ నియంతృత్వానికి బెలూచి ప్రజల ప్రతిఘటన

బెలూచిస్తాన్‌లో తిరుగుబాటు అణగిపోయిందని, 5,501 మంది బెలూచి తిరుగుబాటుదార్లు 2,150 ఆయుధాలతో లొంగిపోయారని, వారికి క్షమాభిక్ష ఇచ్చామని పాక్ ప్రధాని భుట్టో సగర్వంగా ప్రకటించారు ఈ తిరుగుబాటు అణచివేతలో 142 మంది సైనికులు, 241 మంది గిరిజనులు మరణించారని కూడా ఆయన చెప్పారు. ఆ రాష్ట్రంలో సైన్యం రోడ్లను చేస్తుందని, శాంతిభద్రతలను రక్షించే కార్యక్రమం కొనసాగిస్తుందని ఆయన చెప్పారు.

అయితే, అఫ్ఘనిస్తాన్ కథనం ప్రకారం తిరుగుబాటు అణగిపోలేదు. పాక్ ప్రభుత్వం చేతిలో అయిదు వేలమంది బెలూచి పౌరులు వుండివుండవచ్చు కాని, వారెవ్వరూ మనస్సులు మార్చుకోలేదు. ఈ గిరిజనులను లొంగదీయడానికి వారికి అన్నం పెట్టడం లేదని పాక్ న్యాయశాఖ మంత్రి శ్రీ అబ్దుల్ హఫీజ్ పీర్జాదా అంగీకరించారు. నిజానికి, అక్టోబర్ 15వ తేదీ వరకు భుట్టో పెట్టిన గడువును గిరిజనులను వారి కొండ

శ్రీ
జహూర్ బక్ష్

ప్రాంతాల నుంచి సైదానాలకు తరమడానికి పాక్ సైన్యానికి వుపయోగించింది. కాగా, అయిదు వేలమంది తిరుగుబాటుదార్లు తన చేతికి చిక్కినందున,తిరుగుబాటు అణగిపోయిందని భుట్టో భ్రమపడుతూ వుండవచ్చు. ఇంకా కొన్ని కొండజాతులపై పాక్ విమానాల దాడి సాగుతున్నందున, వారికి తిండి, ఆయుధాలు లభించక లొంగిపోవచ్చునని భుట్టో భావిస్తూ వుండవచ్చు. అంటే బెలూచిస్తాన్ పౌరులు ఉపవాసాలతో మాడిపోవడమో, లేక పాక్ ప్రభుత్వానికి లొంగిపోవడమో జరగాలని ఆయన వుద్దేశం.

టిక్కాఖాన్ దుశ్చర్యలు

బెలూచిస్తాన్ తిరుగుబాటును అణచివేయడానికి జనరల్ టిక్కాఖాన్ కదలిన మే మాసంనుంచి అక్కడే వున్నాడు. అక్కడికి టిక్కాఖాన్ లక్షమంది సైనికులను తీసుకునివెళ్ళాడు. అంతేకాక, అతడి అధీనంలో అనేక ఆయుధాలు, మందుగుండు సామగ్రి వున్నాయి. ఇంకా అవసరమైతే రిజర్వు సైనిక దళాలు వస్తాయి, అవసరమైతే, విమానదళం తోడ్పాటు కూడా వుంటుంది.

అయితే, గెరిల్లా పోరాటంముందు ఈ ఎత్తుగడలు సాగవు. బంగ్లాదేశ్, వియత్నామ్‌లలో ఇవి ఫలించలేదు. ఈ విషయం జనరల్ టిక్కాఖాన్‌కు బాగా తెలుసు. అసంఖ్యాకమైన సైన్యాలు వున్నా, బంగ్లాదేశ్ స్వాతంత్ర్య పోరాటాన్ని టిక్కాఖాన్ అణచివేయలేకపోయాడు. కాగా, లక్షమంది సైన్యంతో పదిహేను లక్షలమంది బెలూచిస్తాన్ ప్రజలను అణచివేయగలనని భావించడం పొరపాటు పదిహేనువుంది సైనికులకు ఒక సైనికుడు వున్నాడని ఆయన భావించవచ్చు. అయితే, బెలూచిస్తాన్‌లోని పరిస్థితులు, పిల్లలను మినహాయిస్తే అక్కడి ప్రతి పౌరునికి ఒక సైనికుడు వున్నాడు.

అయినా, ఈ బెలూచిస్తాన్ ప్రజలు మూడు వందల సంవత్సరాల పాటు బ్రిటిష్ ప్రభుత్వాన్నే ప్రతిఘటించగలిగారన్న విషయాన్ని మనం మరువరాదు. చివరికి బ్రిటిష్ ప్రభుత్వమే తగ్గి అక్కడి కొండజాతి వారు తనపట్ల విధేయతను ప్రకటిస్తే చాలునని సంతృప్తిపడింది.

అయూబ్‌ఖాన్ పశ్చిమ పాకిస్తాన్‌ను ఒకే "యూనిట్"గా చేయకపూర్వం బెలూచిస్తాన్‌లో కాలత్, ఖరాన్, మక్రాన్, లాస్ బెలా సంస్థానాలు వుండేవి. ఈ సంస్థానాలన్నింటిలో కొన్ని గిరిజన జాతులుండేవి 1970 లో యాహ్యాఖాన్ హయాంలో పాకిస్తాన్‌లో ఎన్నికలు జరిగినప్పుడు భుట్టోకు చెందిన పీపుల్స్‌పార్టీ కాలత్, లాస్ బెలా సంస్థానాధిపతులను తన వైపు తిప్పుకున్నది ఇప్పుడు ఈ సంస్థానాధీశులే ఒకరు బెలూచిస్తాన్ గవర్నర్, మరొకరు ముఖ్యమంత్రిగా వున్నారు.

అయితే, వలీఖాన్‌కు చెందిన నేషనల్ అవామీపార్టీ ఈ గిరిజన నాయకులలో చెప్పుకోదగిన మందిని ఆకర్షించింది. కాని, భుట్టో పాక్ ప్రెసిడెంట్ కాగానే ఈ గిరిజన అధినేతలను తన పార్టీవైపు తిప్పుకొనాలని ప్రయత్నించాడు.

బెలూచిస్తాన్ సమస్యలవల్ల ఇరాన్‌కు కూడా ఆసక్తి వుంది. ఎందువల్లనంటే, బెలూచిస్తాన్‌లో సగభాగం ఇరాన్‌లోవుంది. బెలూచిస్తాన్‌లోని తిరుగుబాటు తన ప్రాంతానికి కూడా విస్తరించవచ్చునని ఇరాన్ భయపడుతున్నది. పోతే, ఈ తిరుగుబాటుకు అఫ్ఘనిస్తాన్ తోడ్పాటునిస్తున్నది.

బెలూచిస్తాన్ తిరుగుబాటును అణచివేయడంలో యాహ్యాఖాన్ విఫలుడైనాడు. మరి భుట్టో మాత్రం సఫలీకృతుడు కాగలడా?

(6 వ కాలం తరువాయి)

చీదరించినట్టుగా మాట్లాడుతుంటారు. చీటికిమాటికి కసురుకోడం, చెయ్యి చేసుకోడం వంటివి బడుద్ధాయితనానికి తిండి పెట్టడమే అవుతుంది. అటువంటివారికి మానసిక చికిత్స మన చేతిలో వున్నవి ఎన్నోవున్నాయి. ఎన్నుసలుసా తప్పుచేస్తే శిక్షించక మరోసారి తప్పుచెప్పి అవి మరల చేయించండి. ఇతరుల ముందర వారిని ద్వేషించకూడదు. వారి బాధ్యత గురించిపదేపదే చెబుతూవుండాలి. వారి తోటి వయస్సువారిని పోటీ పెట్టి, అలా చెయ్యాలి, యిలా చెయ్యాలి అని మనస్సుకు పోటీ పెట్టాలి. ఒకటి రెండుసార్లు తప్పు చేసినా, బజారుకువెళ్ళి చిన్న పనులు చేసి రమ్మని పంపాలి. మీతో పాటు నాలుగు బజార్లు తిప్పి ఏమి చేస్తున్నారో చెప్పండి. వారిచేత కొన్ని పనులు చేయించండి. మానసిక స్వేచ్ఛ కల్పించండి. చదువులో అలస్యం అయినా సరే, మానసిక చికిత్స మాత్రం ఆలస్యం చేయకూడదు. వీర గాథలు, మంచి సన్నివేశాలు, క్రూర మృగాలున్న సినిమాలు, సర్కస్‌లు, పిల్లలక్షోభపరిచే సినిమాలు చూపించాలి. అతనిలో కనిపించే అమాయకత్వం మటుమాయమయే అవకాశాలు ఉన్నాయి. భయాన్ని గురించి మాట్లాడితే పిరికివాడుతాడు. హాయిగా కొన్ని పనులు వారిచేతనే చేయించండి ఏమీ పట్టించుకోనకపోతే కాలగమనంలో మీ వృద్ధాప్యంలో మీకు గుదిబండగా తయారయి మీ సంసారానికే మత్తుగా మారుతారు. అటువంటివారికి పరికిస్తే ప్రతి చిట్కాచేసి చూడండి. కొన్నాళ్ళకు ఈ బడుద్ధాయిలు గడుగ్గాయిలుగా ఎందుకు మారరు?

—శ్రీమతి వి. కనకదుర్గ కుమారి

శుభ వార్త!

డాక్టర్లకు సాధ్యముగాక వదలివేయబడిన అన్ని వ్యాధులకు చికిత్స చేయబడును. లావుపాటివారు సన్నగను, బలహీనులను బలవంతులుగను చేయబడుదురు. మధుమేహము, రక్తపుపోటు, కుష్టు, బొల్లి, క్యాన్సరు, సంతానము లేని వారుకూడ శ్రీ యోగిగారి కాయకల్ప చికిత్స వల్ల సంపూర్ణ ఫలము బడయగలరు. ఈ చికిత్సవలన దేహములోని వ్యాధులు తొలగిపోవుటయేగాక నూతన యవ్వనము కలుగును. వివరములు కోరువారు పోస్టు ఖర్చులకు రు. 2-00 M. O. పంపవలయును.

శ్రీ యోగాశ్రమము
పెదవాల్తేరు పోస్టు
విశాఖపట్టణము

మీ వస్త్రాలు దరిస్తే సీతాకోక చిలుక వలె అందంగా వుంటారు



దీపావళి కాంతులలో కళకళలాడుతూ వుండండి

ELEGANT

దీపావళి—మీ గృహానికి, జీవితానికి అందం తందాలు. ఆనందోత్సాహాలు తీసుకొచ్చేదినము. సీతాకోక చిలుక మీ కొరకై పరిచయించిన రంగురంగుల లోకానికి విచ్చేయండి సీతాకోక చిలుకయందు మీ అభిరుచికి, మీ వయస్సుకు తగిన వస్త్రం సంసిద్ధంగా వుంటుంది. అది నిక్కరు, నూడు ఏదైనాకావచ్చు. నీలకాశ నీలులు కాంతీపురం-ఆరజీ-కుంభకోణం-పెరిపిలాచే నూలు చీరెలు — పోపలు — లుంగీలు — 'పర్నిషింగ్' ఫాబ్రిక్స్ - తువాళ్ళు రొక్కు మిచ్చి కొన్నా. అమ్మకపు తేదీలైన 14-11-74 వరకు 10% ప్రత్యేక రిబేటు పొందండి. కో ఆప్‌టెక్స్ మరియు కాంబినేషన్లలో అభిస్తాయి.
చేనేత బట్టలు మీ డబ్బుకు సరి అయిన విలువ

కో-ఆప్‌టెక్స్
హ్యాండ్‌లూమ్ సిల్క్స్
ఓల్డ్ కోర్టు హౌస్ స్ట్రీట్

దుంప పంటలకు కొన్ని సూచనలు

పాడిపంటలు

వున దేశంలో వివిధ ప్రాంతాలలో అనేక రకాల దుంపలను పండిస్తున్నారు. అటువంటి వాటిలో కర్రపెండలం, చిలకడదుంప, పెండలం, చేమ, కంద మొదలైనవి ముఖ్యమైనవి. వీటిని తక్కువ ఖర్చుతో భారీయెత్తున పండించవచ్చు. ముఖ్యంగా దక్షిణ రాష్ట్రాలలో కర్ర పెండలం ఎక్కువగా పండించబడుతున్నది. ఇతర దుంప పంటలను కూరగాయ పంటగా వివిధ రాష్ట్రాలలో పండిస్తున్నారు.

పైనచెప్పిన దుంపపంటలన్ని ఏడు నుంచి ఎనిమిది నెలలకు తయారౌతాయి. సాధారణరకపు కర్రపెండలం దుంపలు 10 నుంచి 11 నెలలకు తయారౌతాయి. 'పెండలం, చేమ, కంద దుంపలు తయారుకావడానికి కూడా ఏడు నుంచి తొమ్మిది నెలలు పట్టుతుంది.

చిలగడదుంప తక్కువ కాలంలో - మూడు నుంచి నాలుగు నెలలలో- తయారౌతుంది. అందుచేత పండించే ప్రదేశం, నేలలాలభించే శేషమనుసరించి ఖరీఫ్ ఋతువులోకాని, రబీ ఋతువులోకాని ఏడాదికి ఒకటికంటె ఎక్కువపంటలు పండించవచ్చు అంటేకాకుండా మిశ్రమ పద్ధతిని పంటలు పండించేటప్పుడు ప్రధానమైన పంటను కోసిన తరువాత చిలగడదుంప పను పండించవచ్చు. దెట్ట ప్రాంతాలలో దీనిని రబీపంటగాను, పల్లపు ప్రాంతాలలో ఖరీఫ్ పంటగాను పండిస్తారు. చిలగడ దుంపను సాధారణంగా ఉష్ణమండలంప్రాంతాలలోను ఉపర్-ఉష్ణమండలప్రాంతాలలోనుపండిస్తారు

అయితే, 1500 నుంచి 1800 మీటర్ల ఎత్తు, చెమ్మదనంతో కూడిన చల్లని శీతోష్ణ వరిస్థితులు కలిగి వుండే కొండ ప్రాంతాలలో కూడా దీనిని పండించవచ్చు. చిలగడదుంపను ముదురుగులాబీ పాదుదల వసతి కలిగిన అన్ని రకాల నేలలలో కూడా పండించవచ్చు. అయితే, సారవంతమైన ఇసుకతో కూడిన బంకమన్ను నేలలు దీన్ని పండించడానికి ప్రశస్తమైనవి. చిలగడదుంప మంచుదెబ్బకు తట్టుకొనలేదు. వర్షాభావ పరిస్థితులకు కొద్దిగా తట్టుకొనగలదు. వర్షాధారంతో పండించే ఏడాదికి 75 నుంచి 150 సెం. మీ. వర్షపాతం కావాలి. వర్షాధారంతో పండించేటప్పుడు నైఋతి ఋతుపవనవర్షాలు ప్రారంభించగానే జూన్ - అక్టోబర్ నెలలలో విత్తనాలను నాటుతారు.

పాడిపంటలు

తూర్పు ఈశాన్య ఋతుపవనవర్షాలు దురిసే సెప్టెంబరు - అక్టోబరు నెలలలో రెండు పంటలను పండిస్తారు, ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు తీరప్రాంతంలో నీటి పారుదలలో అక్టోబరు - నవంబర్ నెలలలో చిలగడదుంపను విజయవంతంగా పండించవచ్చు.

కర్రపెండలం 10 నుంచి 11 నెలలకు తయారౌతుంది. నైఋతి ఋతుపవనవర్షాలు ప్రారంభించే ఏప్రిల్-మే నెలలు పెండలం విత్తనాలను నాటడానికి తగినసమయం. ఈశాన్యఋతుపవన వర్షాలు కురిసే సెప్టెంబర్-అక్టోబర్ నెలలలో కూడా పెండలం విత్తనాలను నాటవచ్చు. నీటి పారుదల సౌకర్యాలు కలిగివుండి, దుంపలు ఎదిగే సమయంలో నేలలో తగినంత తేమ లభించే నేలలలో ఏడాదిపొడుగునా దీన్ని పండించవచ్చు.

చేమదుంపలు నేలలో తగినంత తేమ లేనట్లయితే బాగాపండవు. నేలలో నీరునిలువ వుండే ప్రాంతాలలో రబీ ఋతువులో వీటిని పండించవచ్చు. ఈ పంటను ఎక్కువ నీడ లభించే ప్రదేశాలు అవసరం. అందుచేత, వీటిని మిశ్రమపంటగా ఏడాది పొడుగునా పండించే కొబ్బరిమొదలైన వాటితో కలిపి విజయవంతంగా పండించవచ్చు.

పిల్లల పెడదారులకు కారకులెవరు?

"మావాడు వట్టి బడుద్ధాయండి"అని బడాయిగా చెప్పుకుంటూంటారు కొందరు. వారి స్నేహితులు. బంధుకోటిలో అలా చెప్పుకోడం గొప్ప అనుకుంటారు. కాని, ఆ బడుద్ధాయి వల్ల ఆ పనుంటానికే తీరని లోపం జరుగుతుందనేది తెలియదు. పిల్లలకు అరేళ్ళుదాటినాక చదువు జోలికిపోకపోతే సరికి అప్పటి వరకు వారి జీవితాన్ని ఆశ్రయించి వున్న గారాబం పటుత్వాన్ని తారి కూర్చుంటుంది.

అది మొదలువారి మనస్తత్వానికి చదువు ఒక తిండివంటిది. పెంపకం లోపం వల్లగాని, పోషణలోపంవలన గాని, ఇతరత అలవాట్లనుబట్టి గాని, అన్నిటికీమించి తల్లిదండ్రుల శ్రద్ధాలోపంవల్లగాని బడుద్ధాయిలనే వాళ్ళు తయారవుతారు. ఇది ఇన్నాళ్ళుగా వచ్చిందికాదు. ఇన్నాళ్ళుగా అంగవైకల్యాలు రావచ్చు. ఈ అంగవైకల్యానికి కూడా ఈ రోజులలో ఇన్సూరెన్స్ క్లెయిమ్ లేక నేచురోపతి ద్వారా నివారణోపాయాలున్నాయి.

బడుద్ధాయితనం అనేది మానసిక పటిష్టతకు ఏదో లోటు జరిగితేనే వస్తుంది. ఆ పనికిందుకు ఇవేమీ తెలియవు. "అ! ఎప్పటికయినా బాగుపడతాడా!" అని ఆశ్చర్యపడడం జరుగుతుంది. తోటి పిల్లలతో అట, చదువులకు వెళ్ళినప్పుడు వారు ఎన్నో హింసలకు పాలవుతూ వుంటాడు. ఇటువంటి వారిని నవటగా చూస్తారు. అటపాటలలోకి రానియ్యరు "నా జీవితం ఇంతే కాబోలు" అని తనలో అనుకుని, సరిపుచ్చుకుంటాడు. ఇంట తలిదండ్రుల ఆప్యాయత కరువయి ఎదిరించి చెప్పడం కూడా నేర్చుకోలేడు. ఎవరైనా "ఏమండీ మీ వారు అలా వుంటారే" అనడిగితే "ఆ వాడు వట్టి బడుద్ధాయండీ. ఎంత కొట్టినా మారడు. ఈ మధ్య మందులు కూడా ఇప్పిస్తున్నాం" అని చెబుతారు. కొందరయితే పరస్పరాలు తిని పంపాం అని, జపాలు కూడా చేయించాం [illegible] చెప్పుకుంటారు

(మిగతా 8 వ కాలంలో)

వనితాజ్యోతి

కోడూరు గ్రామ పంచాయతీ

టెండరు నోటీసు

Roc. No. 463/74. A2 Dated 30-10-74.

దివి తాలూకా కోడూరు గ్రామ పంచాయతీకి సంబంధించి ఈ దిగువ షెడ్యూలు దాఖలా పనులు చేయుటకు ఈ పంచాయతీ రిజిష్టర్డు కంట్రాక్టర్సునుండి తేదీ శుక్రవారం సాయంత్రం 3-00 గంటలవరకు సీల్డు టెండర్సు కోరబడుచున్నవి. అదే రోజు సాయంత్రం గం. 3-30లకు హాజరైయున్న టెండరుదార్ల సమక్షమున తెరువబడును. ఇతర వివరములు, షరతులు ఆఫీసు పనిచేయు కాలమునందు తెలుసుకొనవచ్చును. ప్రతి రు. 100/-లకు రు. 5/-లు టెండరు డిపాజిట్టు చెల్లించవలయును.

షెడ్యూలు

మూడు మైలు రోడ్లు :	రు. 13,000/-	డిపాజిట్టు రు. 650-00.
ఏడు మట్టి రోడ్లు :	రు. 7,620/-	డిపాజిట్టు రు. 385-00.
ఆఫీసు భవనం మరమ్మత్తు :	రు. 2,300/-	డిపాజిట్టు రు. 115-00.

(సం) అబ్దుల్ జలీల్‌ఖాన్,
కార్యనిర్వహణాధికారి.
గ్రామ పంచాయతీ, కోడూరు, దివి తాలూకా.

కోడూరు.
30-10-74.

మన పక్కింటి వాళ్ళు, ఎదురింటివాళ్ళు రెండుసార్లు చూశారు! నిన్న మా అమ్మగారు కూడా చూపిచ్చాను! కాని ... మనం మాత్రం చూడటం అవలేదు! ఈ ఆదివారమైనా వెడదామా...."

చెప్పిదానా! నేను నిన్ననే అడ్వాన్సు బుకింగులో టిక్కెట్లు కొన్నాను. వింట త్వరగా కానీయ్! మ్యాట్నీకి వెడదాం!

ఇంతకీ వాళ్ళు ఏ సినిమాకు వెళుతున్నారో తెలుసా! "అమీర్ గరీబ్". ఇప్పుడు నగరంలోమంచి విజయవంతమైన చిత్రం అమీర్ గరీబ్, అమీర్ గరీబ్.

దీర్ఘరోగులకు ఉత్తమసిద్ధవైద్యం

హస్తప్రయోగం అంగిము చిన్నదయి అవసర కాలమందు అసంతృప్తి, శుక్లస్కలనం, నపుంసకత్వం, హెర్నియా, చర్మ వ్యాధులు పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును పరిణీయం (బుర్ద) మాత్రవ్యాధులు అవసరమే లేకుండ రండి డా॥ దేవర ఫోన్ 551 మార్వాడి గుడివద్ద తెనాలి ద్రాంచి: 9 డి శివాజీస్ట్రీట్ మద్రాసు 17

Suvarna

సంతాన్ హాస్పిటల్

డా॥ కె ఎస్ సయని

M A M S (Punjab)

స్త్రీ పురుషుల వంధ్యత్వములో స్పెషలిస్టులు

దేశమంతటా మా సంస్థను తీసుకొని పంతానములేని వేలాది దంపతులు ప్రయోజనం పొందారు స్త్రీలను పరీక్ష చేయటానికి ఆధునికోపకరణాలు పురుషులు తీసుకువస్తారు మనిలిపట్నంలో మమ్మల్ని కలుసుకొని మీరు మీ వసతికాళమును ఉపయోగించుకోండి

హైదరాబాద్

కాయి శ్రీనివాసనిలయం హుసేనీగూడ సికింద్రాబాద్ ఉప్పల్‌రోడ్ నర్సీ ఆప్ ఇండియా లేదా నోరికాలనీ బస్సు: రూట్లు నెం 18 సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ నుండి కోఠీనుండి బస్ రూట్ 92

ప్రోగ్రాం: 5-11-74 నుంచి 14-11-74 వరకు, 12-12-74నుంచి 21-12-74 వరకు

విజయవాడ

శ్రీ రాజేశ్వరి నిలయం. పోస్టాఫీసు రోడ్. రామకృష్ణనగర్. మేరీస్టెల్లా స్కూల్ కళాశాల ఎదురుగా. పటమట విజయవాడ-3.

ప్రోగ్రాం: 17-11-74 నుంచి 26-11-74 వరకు, 25-12-74 నుంచి 14-1-75 వరకు

వెల్లూరు

హౌస్ నెం. 23/445. వహాబ్ పేట్ ఫుడ్రాసు బస్‌స్టాండ్. వెల్లూరు-1

ప్రోగ్రాం: 23-11-74 నుంచి 8-12-74 వరకు 7-1-75 నుంచి 18-1-75 వరకు

ఢిల్లీ (హెడ్ ఆఫీసు)

20-బి. ప్రభుదాస్ మార్కెట్. కరోల్‌బాగ్ ఢిల్లీ-5. ఫోను: 585252

ప్రోగ్రాం: 23-10-74 నుంచి 2-11-74 వరకు 19-1-75 నుంచి 27-1-75 వరకు

పనివేళలు: ఉ॥ గం. 10.00 ల నుంచి సా॥ గం. 4.00 ల వరకు

పైగా అన్ని కేంద్రములకు సంవత్సర మంతటా వారు దర్శిస్తారు.

PRAVIN INDIA

వర్గీకృత ప్రకటనలు

పుస్తకములు

గ్రామకరణం. అండ్ మునిసబు పరీక్ష పుస్తకములకు: బాలేపల్లి నాగభూషణరావు. 6/1 అరండల్ పేట. గుంటూరు-2 అని వ్రాయవలెను. (కమీషనుపై పంపబడును).

పాలసీ పోయినది

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మచిలీపట్టణం - డివిజనల్ ఆఫీసు

పై వారిచే శ్రీ గొలకోటి నరసింహమూర్తి జీవితము పై తీసికోబడిన నెం. 12884592 టి. గల పాలసీ పోయినదని తెలియవచ్చినది. ఈ ప్రకటన తేదీ నుంచి ఒక నెలరోజులలోగా ఎవరైనా అభ్యంతరములు రాకున్నచో తిరిగి డూప్లికేటు పాలసీ ఇవ్వబడునని ఇందుమూలముగా తెలియపర్చబడినది.

మచిలీపట్టణం (సం) ఎన్. టి. రాజు. తి 3-11-74 సీనియర్ డివిజనల్ మేనేజర్.

చిత్రజ్యోతి

రొటీ కపడా ఔర్ మకాన్

మనిషికి కావలసిన మూడు అవసరాలు తిండి, గుడ్డ, నిద్ర అని వివరిస్తూ ప్రఖ్యాత హిందీ చిత్ర దర్శకుడు, నిర్మాత నటుడు, రచయిత మనోజ్ కుమార్ తాను భరత్ పాత్ర ధరిస్తూ శశికపూర్(వ్యాపారి) జీత్ అమన్ (భోగభాగ్యాలకోరే యువతి) మౌసమి ఛటర్జి (పేదపిల్ల) అమితాబ్ బచన్ (తెలుగుదాటు చేసే విద్యార్థి) ప్రేమ్‌నాథ్ (కార్పెంటర్) మనవపురి, బిరిత్ మున్నగువారితో ఈస్ట్‌మన్‌కలర్‌లో నిర్మించిన దారీ చిత్రం యిదే. లక్ష్మీ ప్యారే సంగీతం. శ్రీ విజయలక్ష్మి పిలింస్ ద్వారా నవంబర్ రెండోవారంలో విడుదల.

"శ్రీ చాముండేశ్వరి మహిమ"లో బి. సరోజాదేవి

"రాజ్యంలో రాబందులు"లో రామకృష్ణ

చిత్రసమీక్ష: దొరబాబు

కళలకంటె కళవంలో కొత్తదనంవున్న చిత్రం పజీ-మాదవి కంబైన్స్‌వారి "దొరబాబు".

చంద్రానికి చెల్లెలు లక్ష్మి అంటే ప్రాణం. బి. ఇ. వ్యాసలున్న స్నేహితుడు ఆనంద్‌కు ఇచ్చి వివాహం చేస్తాడు. ఆనంద్ స్నేహితుడొకడు అతడిని దొంగ బ్రాంచిని. అతడు మైకంలోవున్న సమయంలో లక్ష్మిని బలాత్కరించబోతాడు. అప్పుడే వచ్చిన చంద్రం అతనిని కొట్టగా. అతడు మరణించడం, చంద్రం జైలుకు వెళ్ళడం జరుగుతుంది.

ఇదంతా ప్లాష్‌బ్యాక్-జైలులో వుండగానే చంద్రానికి రాధ అనే కలవారి అమ్మాయితో పరిచయమై, అది సహజంగానే ప్రేమగా మారింది.

జైలునుంచి వచ్చిన చంద్రానికి ఒక చదు విషం బయటపడింది. తన బావ ఆనంద్ ఒక స్మగ్లర్ల ముఠా చేతిలో కీలుబొమ్మ అయినాడని, ఆ ముఠాకు చెందిన వన్నెరాడికి తన చెల్లెలిచేత పూడిగంకూడా చేయిస్తున్నాడని తెలుసుకున్నాడు.

చం. దం. రాధలు కలిసి ఆ స్మగ్లర్స్ ముఠాను ఎలా పట్టుకున్నారన్నదే ఈ చిత్రం లోని ఎత్తుగడ వస్తువేశం.

ఎంతో ఖర్చుపెట్టి, కన్నుల పండువైన రంగులతో, భారీ సెట్టింగులతో, ఆధునికమైన పద్ధతులలో. హీరోకు చిత్ర విచిత్రమైన దుస్తులలో, క్రయిం, థ్రిల్, శృంగారం, ఫ్యామిలీ సెంటిమెంటు మేళవించి తీసిన ఈ చిత్రంలో నిర్మాతలు జి. రాజేంద్రప్రసాద్, జె. సుబ్బారావు. దర్శకుడు జాతిసెని రామారావుల శ్రమ అడుగడుగునా కనిపిస్తుంది.

ఈ చిత్రంలో నాగేశ్వరరావు వయస్సును వెనక్కి మళ్ళిస్తున్నారా అనిపించేటంత హుషారుగా కొత్త తరహా పాత్రను పోషించాడు. రాధగా ఫుంజాల. లక్ష్మిగా చంద్రకళ, స్మగ్లర్ల ముఠా నాయకుడు భుజంగంగా సత్యనారాయణ అయా పాత్రలను సమర్థంగా పోషించారు. రాజబాబు ఈ చిత్రంలో మరొక కొత్తతరహా హాస్యాన్ని అందించాడు. గోపీ మాటలు. జె. వి. రాఘవులు సంగీతం చిత్రం ఉత్సాహంగా ఎదుగెత్తడానికి దోహదం చేశాయి.

ద్వితీయార్థంలో పాశ్చాత్య చిత్రాలను జ్ఞాపకం చేసే ఈ చిత్రాన్ని లక్ష్మీఫిల్మ్స్ వారు విడుదల చేశారు.

—తుర్లపాటి



"దేవుడు చేసిన పెళ్ళి"లో శోభన్ బాబు

"చిన్ననాటి కలలు"లో అల్లు రామలింగయ్య

ఉయ్యూరులో పాటల పోటీలు

ఉయ్యూరు శ్రీ లలితకళా సమితి వార్షికమహోత్సవ శ్రీమతి టి కృష్ణకుమారి అధ్యక్షతన జరిగింది. శ్రీయుతులు తుర్లపాటి కుటుంబరావు, జి. సి. కొండయ్య, డాక్టర్ మిక్కిలినేని సాంబశివరావు ఉపన్యసించారు. కార్యదర్శి శ్రీ శివరావు మన్నె అభివందనాలతో సభ ముగిసినది.

ఈ వార్షికోత్సవ సందర్భంలో రాష్ట్రస్థాయిలో పేటపాల పాటల పోటీలు జరిగాయి 21 మంది పోటీలలో పాల్గొన్నారు. శ్రీ యం. మురళీకృష్ణరావు (చినఓగిరాల) ప్రథమములుగాను. శ్రీ కోనాల అశోక్ (విజయవాడ) ద్వితీయులుగాను శ్రీ పి. భాస్కరరావు (గన్నవరం) తృతీయులుగాను వచ్చారు. శ్రీ డి. నరసింహస్వామి (కాజీపేట)కి ప్రత్యేక బహుమతి లభించింది. విజేతలకు అధ్యక్షత వహించిన శ్రీమతి కృష్ణకుమారి బహుమతులను పంచిపెట్టారు.

"జమీందారుగారి అమ్మాయి"లో మమత

రాశిచక్రం

3-11-74 మొదలు 9-11-74 వరకు

గ్రహస్థితి: వృశ్చికంలో కేతువు; మిథునంలో శని; తులలో సూర్య, కుజ, బుధ, శుక్రులు; వృశ్చికంలో రాహువు; కుంభంలో గురువు; చంద్రుడు మిథున, కర్కాటక, సింహరాసులలో.

* * *

వేదశనగ నప్పుమాసి ధరలు ఈ వారమంతా తేజీలోనే ఉంటవి.

మేషం: (అశ్విని భరణి, కృత్తిక 1 పాదం)

విరుద్ధాహారకరమయిన వారం. శత్రుబాధ ఎక్కువ. మీ ఆలోచనలు తిన్నగా అమలు జరుగవు. అందరూ మీ కార్యకలాపాలలో తప్పులు వెదుకుతారు. వ్యవహారాలలో చిక్కులు ఎక్కువగా వుంటవి. రావలసినంత డబ్బు చేతికిరాదు. పిల్లల ఆరోగ్య క్షేమాలు గురించి కలవరంగా వుంటుంది. 6. 7 తేదీలలో మధుర భోజనం, మిత్ర సమావేశం.

వృషభం: కృత్తిక పుగశిర పా 1. రోహిణి. వ్రా 2. 3. 4)

వృత్తి, వ్యాపారాలు ఇబ్బందులు లేకుండా సాగుతవి. అయితే, ఆదాయం చాలా తక్కువ. ఈ వారం అరిష్టవారం. ఆకస్మాత్తుగా ప్రమాదాలు సంభవించే సూచనలున్నవి. దానధర్మాలు చేస్తారు. నిర్హేతుకంగా నిందలువస్తవి. శుభకార్యాల ప్రస్తావనలు ఆశాజనకంగా కనబడుతవి. 3. 4 తేదీలలో అధికమయిన ధనాదాయం. ప్రయాణాలు.

మిథునం: (పునర్వసు. 3. 4 పా.ఆశ్ల)

చిక్కు వ్యవహారాలు పూర్తిగా పరిష్కారమవుతవి. మీకు మనశ్శాంతి కలుగుతుంది. ఈ వారం సంకోచం లేకుండా ధర్మకార్యాలు నిర్వర్తిస్తారు. వ్యవహారాలలో గెలుస్తారు. మీ బాధ్యతలలో సహోద్యోగులు మిత్రులు కొలుపుతారు. వ్యాపార, ఉద్యోగాలలో ఆదాయం పెరుగుతుంది. 5. 6 తేదీలలో ఆస్తి సంపాదన; ఆకస్మాత్తుగా లాభం.

కర్కాటకం: (పునర్వసు 4 పా. పుష్యమి ఆశ్లేష)

ఉద్యోగంలో ఇబ్బందిపడతారు. మీ హోదా అధికారం తగ్గుతుంది. వ్యసనం మీ విషయంలో దోషాలు వెదకుతారు. కొత్తగా వ్యాపారాలను గురించి చేసే ప్రయత్నాలు సంతోషాన్ని కలిగింపవు. ధర్మకర్తృత్వంవంటి గౌరవపదవులు వస్తవి. 8. 9 తేదీలలో అదాయంలేని శ్రమ. బంధువర్గసమావేశం.

సింహం: (మఘ. పుబ్బ. ఉత్తర1 పా.

ఏ కార్యక్రమంలో దిగుదామన్నా, మనస్సులో ఊగిసలాట ఎక్కువ. ఆరోగ్యం తిన్నగా వుండదు. డబ్బు ఇబ్బందులు పెరుగుతవి. గౌరవప్రదమైన సాంఘిక కార్యాలు నిర్వహిస్తారు. వస్తు వాహనాలు కొంటారు. ఇది తప్పనిసరి. వ్యాపారాలలో సమర్థత కనబరుస్తారు. 8. 9 తేదీలలో ఖర్చులెక్కువ. ఆరోగ్యం బాగుండదు.

కన్య: (ఉత్తర 2. 3. 4 పా. హస్త, చిత్త 1. 2 పా)

ఈ వారం డబ్బురాబడి బాగావస్తుంది. వాహనాలు, పాడిపశువులు కొంటారు. నష్టాలకు సిద్ధపడి వ్యవహారాలు తెగతెంపులు చేసుకొంటారు. చాలా ఆప్యాయంగా వుండున్న మిత్రులు మిమ్మలను అయిష్ట భావంతో చూస్తారు. దొంగతనంవంటి సన్నివేశాలూ వుంటవి. 3. 4 తేదీలలో అనారోగ్యం. కార్యభారం.

తుల: (చిత్త 3 4 పా॥ స్వాతి, విశాఖ 1 2 3 పా)

ఈవారం మీరు ఆలోచించే పనులు పరిపక్వమయిన లోటూ లేకుండా పూర్తి అవుతవి. మాటలింకంతో డబ్బు సంపాదిస్తారు. వస్తువులు కొంటారు. బట్టలు కొంటారు. ఉద్యోగంసంపాదించుకొంటారు. ఈ వారం నాభిసమీప ప్రదేశంలో ఆపరేషను జరిగే సూచనలున్నవి. 3. 4. 5 తేదీలలో పుణ్యకార్యాలు. ప్రయాణాలు.

వృశ్చికం: (విశాఖ. 4 పా: అనూరాధ జ్యేష్ఠ)

ఈ వారం డబ్బు విషయంలో బాగా యిబ్బంది పడతారు. ఆదాయం చాలా విరుద్ధంగా వుంటుంది. కుటుంబంలో ఖర్చులు (తప్పనిసరి ఖర్చులు) చాలా ఎక్కువ. నమ్మి మోసపోతారు. వ్యవహారాల జోలికిపోవద్దు. వేళకు ఆహారం లేక బాధపడతారు. 3. 4. 5 తేదీలలో గాయాలు; వృత్తిలో శ్రమ.

ధనుస్సు: (మూ ల. పూర్వాషాఢ. ఉత్తరాషాఢ. 1 పా)

ఎవరి దగ్గరనుంచో సహాయం వస్తుందని నంబరపడుతూ ఈ రోజున. పెద్ద ఖర్చులలో దిగుతారు. అందువల్ల, ఇబ్బంది పడతారు. మీ బంధువులు మిమ్మలను చికాకు పరుస్తారు. ఉద్యోగంలో స్థానం మార్పు వస్తుంది. వ్యాపారాలలో భాగస్తులు పంచన చేస్తారు. 8. 9 తేదీలలో వివాదం. విలాసాలు. ముఖ్యమయిన పనులకు విఘ్నం.

మకరం: (ఉత్తరాషాఢ 2. 3. 4 పా.)

విజయవంతమయిన వారం. శుభకార్యాలు. ఆస్తి కొనడం మొదలయిన పనులు. మీరనుకొన్నదానికన్నా తక్కువ డబ్బుతో నెరవేర్చడానికి అవకాశం కలుగుతుంది. ముఖంలో వావువంటి బాధలు కనబడుతవి. బుద్ధి చాకచక్యంతో వృత్తి, వ్యాపారాలు నిర్వహిస్తారు. 4. 7 తేదీలలో రంజయిన ఆహార పానీయాలు. పరిమళ ద్రవ్యానుభవం.

కుంభం: (ధనిష్ఠ 3. 4 పా. శతభిషం)

సంఘంలో గౌరవం సంపాదించుకొంటారు. జీవితం ఉత్సాహవంతంగా వుంటుంది. కొత్త మిత్రులను సంపాదించుకొంటారు. ఆస్తిని అమ్మే ఆలోచనలు చేస్తారుగాని, త్వరగా, పనులు పూర్తికావు. బాగం చివర పుణ్యకార్యాలు నిర్వహిస్తారు. వృత్తిలో ఆడంబరమెక్కువ. 8. 9 తేదీలలో న్యాయ, ధర్మ సంబంధమయిన చిక్కులు; అనారోగ్యం.

మీనం: (పూర్వాభాద్ర 4 పా: ఉత్తరాభాద్ర, రేవతి)

గౌరవమర్యాదల ఇబ్బందులు తలెత్తవి. వృత్తి బాగా లాభదాయకంగా వుంటుంది. వ్యవహారపు చిక్కులు రాగల సూచనలున్నవి. ఆరోగ్యం బాగుండదు. ఆవులను గురించిన ఆందోళన ఉంటవి. మనస్సుకు ప్రశాంతత తక్కువ. 6. 7 తేదీలలో ఎంత డబ్బు వచ్చినా చిక్కులు; నౌకర్లవల్ల నష్టాలు.

పాతూరి సుబ్బరాయశాస్త్రి

డా॥ పి.వి.కె. రావ్, B.A. (సెక్స్ స్పెషలిస్ట్)

వైద్యవిద్యావిశారద — వైద్యాచార్య

హస్తప్రయోగం, అంగము చిన్నదగుట, నరముల బలహీనత, నపుంసకత్వము, అకాల నష్టము, శీఘ్ర స్కలనము, సుఖవ్యాధులకు, మానసిక వ్యాధులకు శాస్త్రీయ చికిత్స, విదేశీ యంత్రములతో ప్రత్యేక చికిత్స. పోస్టుద్వారాకూడా చికిత్స కలదు.

రావూస్ క్లినిక్

బ్రాడ్‌పేట్ బ్రాంచ్ రోడ్, తెనాలి. ఫోన్: 700

వేళలు: ఎతిరోజు ఉ॥ 8 గం॥ నుండి రాత్రి 9 గం॥ల వరకు

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు

కాజీపేట & డోర్నకల్ లోకోషెడ్స్ మరియు ద్రోణాచలం & కొత్తుంట్ల లోకో డిపోతద్వ ప్రతి పెద్దకు ఎదురుగా తెలియవరచబడిన కాలమునకు కోల్ హాండ్లింగ్ పనులనేసిన పెండర్లు డివిజనల్ సూపరింటెండింగ్ (మెకానికల్) దక్షిణ మధ్య రైల్వే. సికింద్రాబాద్-500025 వారిచే 22-11-1974 తేదీ గం. 15.00 ల లోపు అందునట్లు పంపవలయును.

షెడ్/డిపో	డిపాజిట్ చేయవలసిన ఎర్నెస్టు మనీ	సుమారు కంట్రాక్టు విలువ	కంట్రాక్టు కాలము
	రు.	రు.	
(1) కాజీపేట షెడ్	14.320-00	7.16.000-00	1-1-1975 నుంది 31-12-1977 వరకు
(2) డోర్నకల్ షెడ్	4.875-00	1.95,000-00	—డిటో—
(3) ద్రోణాచలం డిపో	2.925-00	1.17,000-00	—డిపో—
(4) కొత్తుంట్ల డిపో	1.925-00	77,000-00	—డిటో—

2. ఎర్నెస్టుమనీ. డివిజనల్ పే మాస్టర్, సౌత్ సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ స్టేషన్, సికింద్రాబాద్‌వారికి 20-11-1974 తేదీ గం. 12.00 లలోగా డిపాజిట్ చేయాలి.

3. విస్తృత పెండరు ఫారముల ఖరీదు రు. 5/- లను (వాపసు చేయబడనది) డివిజనల్ పే మాస్టర్, సౌత్ సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ వారికి చెల్లించి అందుబాటు పొందిన రశీదు దాఖలుచేసి దిగువ సంతకముదారుని కార్యాలయము నుండి 18-11-74 తేదీ గం॥ 16.00ల వరకు స్వయంగా పొందవచ్చును. పెండరు ఫారములు పోస్టుద్వారా కూడా 18-11-1974 లోపు పొందవచ్చును. అందుకుగాను రు. 7/-లు (వాపసు చేయబడనది) డివిజనల్ పే మాస్టర్, సౌత్ సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ వారికి చెల్లించాలి. అట్లు చెల్లించినట్లుగా, చెల్లించిన నగదు రశీదు నెంబరు మరియు తేదీ తెలియ పరుస్తూ దిగువ సంతకముదారునికి తెలియపరచవలయును.

4. పైన పేర్కొనబడిన ప్రతి షెడ్/డిపోకు ప్రత్యేక పెండర్లు దాఖలు చేయవలయును.

5. పెండర్‌తోపాటు అమలులో వున్న ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెటు మరియు సాల్వెన్సీ సర్టిఫికెటు జతపర్చాలి.

6. పెండర్లు 22-11-1974 తేదీ గం॥ 16.00 లకు ఈ కార్యాలయమునందు అప్పటికి హాజరు అయిన పెండరుదార్లు లేదా వారి అధికారయుత ప్రతినిధుల సమక్షములో తెరువబడును.

7. ఏ కారణము చూపకుండానే ఏ పెండరునైనా లేదా ప్రతి పెండరును తిరస్కరించు అధికారము దిగువ సంతకముదారు కలిగివున్నారు.

డివిజనల్ సూపరింటెండెంట్ (mechl)

సౌత్ సెంట్రల్ రైల్వే,

సికిం దాబాద్-500025.

Pub 230/74-75

క్రొత్త సరుకు వచ్చినది

పరిశుభ్రమైన పావురం మార్కు కొబ్బరి నూనెను ఎల్లప్పుడు వాడండి.

కేరళ ఆయిల్ ట్రేడర్సు

కెవాల్ రోడ్డు, విజయవాడ-1. ఫోన్: 77094

దీపావళి సంరంభం!

multiply with

Asoka® Glucose Milk BISCUITS



ENRICHED WITH MILK, GLUCOSE & VITAMINS

నేడే ప్రారంభం! [ఉ॥ గం॥ 10-30 ని॥లకు]

గుడివాడ లో అత్యంత ఆధునిక వస్త్ర నిలయం

అందరి అభిరుచులకు అనువైన వస్త్రాలయం

స్త్రీ, పురుష, బాల బాలికలకు అవసరమైన అన్నిరకాల వస్త్రాలు మిల్ రేటుకే అందించగల వస్త్రాలయం

మమత (ఎయిర్‌కండిషన్డ్ షో రూమ్)

మునిసిపల్ ఆఫీసు రోడ్ :: గుడివాడ.

చెల్లారామ్

వస్త్ర విభాగానికి

ప్రఖ్యాత సినీ నటుడు

శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు

ప్రారంభోత్సవం చేస్తారు

★

గ్వాలియర్ సూటింగ్

వస్త్ర విభాగానికి

ప్రఖ్యాత సినీ నటుడు

శ్రీ కైకాల సత్యనారాయణ

ప్రారంభోత్సవం చేస్తారు

సత్యానికి సంకెళ్లు

విజయవాడ — శ్రీ దుర్గాకళామందిరంలో

4-11-74 నుండి రు.2-30 క్లాసుకు

ఉదయం గం. 10-00ల నుండి గం. 12-00 ల వరకు

ప్రతి రోజు అడ్వాన్సు బుకింగ్ కలదు.



ముఖ్యమైన ప్రకటన

మూడికి మూడుపాళ్ళు సినలైనది

ముఖ్యంగా : * అరిష్టాస్ & లాలాస్
* సిద్ధమకరధ్వజ * వసంత కుసుమాకర
* ఖ స్నాస్ * ఖటికాస్

అన్ని ఆయుర్వేద మందుల తయారీదారులు
ఆర్య ఆయుర్వేద అశ్రమం.
పి-73. అమృతలాల్ ముఖర్జీ రోడ్డు.
కలకత్తా-700028.



Printed and Published by K.L.N. Prasad at Andhra Printer Ltd., Vijayawada-10. Editor Narla Venkateswara Rao



Phone: 442254

MOTION PICTURE PRODUCERS
34 HABIBULLAH ROAD MADRAS-17

మీరు చిత్రాన్ని గురించి ప్రేక్షకమహాశయులు కురిపించే ప్రశంశలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు కమ్మని కథకు మీరిచ్చే విలువ, సభ్యతగల శృంగారానికి మీరిచ్చే గౌరవం, ఉత్తమ సాంకేతిక విలువలకి మీరు చూపించే అభిమానం, మితిమీరని, వున్నత నటనకి మీరు చూపించే ఆదరం మంచి చిత్రానికి మీరిచ్చే మన్నన "మంచి మనుషులు" చిత్రం పూర్తిగా అందుకున్నదని మీ పుత్రరాల ద్వారా నాకు అర్థమైంది అంతకు మించిన ఆనందం మరింకేమీ లేదు మీ ఆదరణాభిమానాలు నిలబెట్టుకోవటానికి సర్వదా కృషి చేస్తూ వుంటాను.

ఇట్లు

కె. విశ్వనాథ్ దర్శకత్వంలో

విజయలక్ష్మి మూవీస్

అమ్మ మనసు

నవంబర్ 16 విడుదల!
ఉదయం ఆటతో...

ఉత్తమ చిత్రాలకి ఏం ఎదురు చూపే
మీ హృదయాలపై పూలజల్లు కురిపించే
చిత్రం!

నిర్మాత: జి.వి.యస్.రాజు

మాటలు: డి.వి.నరసరాజు.
భాష: బి.రామచంద్రయ్య
సంగీతం: కె.వి.మహాదేవన్

సౌత్ డిస్ట్రిబ్యూటర్స్
అనిల్ ప్రభాస్
ఎంటర్ ప్రైజెస్
విడుదల,
నవయుగ
కిడేడ్,
విజయలక్ష్మి మూవీస్

Veekay

విజయవాడ మధుగార్డెన్స్‌లో అంత్యాక్షరి పాటల పోటీ ప్రదర్శన జరుగుతుంది. వివరములకు, కమ్మర్షియల్ అడ్వర్టైజింగు ఏజెన్సీ, పున్నమ్మతోట : విజయవాడ-10.